మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 14-01-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 108 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. " రాష్ట్ర ప్రజలందరికీ భోగి, మకరసంక్రాంతి శుభాకాంక్షలు. మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని,రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## టీకాలపై ఆప్షన్ లేదు !

### స్పష్టం చేసిన కేంద్ర ఆరోగ్యశాఖ

దిల్లీ: దేశంలో కరోనా వ్యాక్సిన్ పంపిణీ ప్రక్రియ జనవరి 16న ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అత్యవసర వినియోగం కింద అనుమతి పొందిన కొవిషీల్డ్, కొవాగ్జిన్ టీకాలను అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, వీటిలో ఏదో తరువాయి 2లో..




## ఇళ్ల పట్టాలకు రాక్షసుల్లా అడ్డు తగులుతున్నారు..



తాడేపల్లి: రాష్ట్రంలోని దుష్ట శక్తులన్ని ఏకమై ప్రజా సంక్షేమానికి అడ్డు తగులుతున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రారంభించే సమయంలో దేవాలయాలపై జరుగుతున్నదాడుల వెనుక భారీ కుట్ర కోణం దాగివుందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. సున్నితమైన అంశాలను రెచ్చగొట్టడం ద్వారా రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై బురద చల్లే ఉద్దేశంతో టీడీపీ అధినేత చంద్రబాబే ఈ కుట్రలకు నాయకత్వం వహిస్తున్నారన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భారీ ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుంటే కొందరు రాక్షసుల్లా అడ్డుతగులుతున్నారని సజ్జల దుయ్యబట్టారు. ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా 31 లక్షల అడపడుచుల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమం జరుగుతంటే, వాటిని చీకటితో చెరిపేసే ఉద్దేశంలో చంద్రబాబు అండ్ కో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో భక్తిని, మతాన్ని రాజకీయాల్లోకి తీసుకురావద్దని ఆయన తరువాయి 2లో..

## నా సర్వీసులో ఇలాంటి వ్యాఖ్యలు వినలేదు

### ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్



అమరావతి: దేవాలయాలపై దాడుల కు సంబంధించి ఊహాగానాలు, పుకార్లు రేకెత్తించినా సామాన్యులు సంయమనంతో వ్యవహరించారని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఈ సమయంలో పోలీసులపై వచ్చిన విమర్శలను ఆయన ఖండించారు. తన సర్వీసులో పోలీసులపై ఇలాంటి వ్యాఖ్యలు ఎప్పుడూ వినలేదన్నారు. పోలీసులు కులాలు, మతాలకు అనుగుణంగా కాకుండా రాజ్యాంగానికి లోబడే పనిచేస్తారని తెలిపారు. బుధవారం డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2020లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నామని, కరోనా సమయంలో రాత్రింబవళ్లు కష్టపడి పని చేశామని డీజీపీ వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 58,871 ఆలయాలకు జియో ట్యాగింగ్‌తో అనుసంధానం చేశామన్నారు. 43,824 సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనుమా నాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారం ఇవ్వాలని, ఆలయాలపై ప్రత్యేకంగా 93929 03400 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని డీజీపీ తెలిపారు.

## సైన్యం అన్నింటికీ సిద్ధంగా ఉంది : భారత ఆర్మీ చీఫ్



దిల్లీ: దేశానికి ఎటునుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా భారతసైన్యం వాటిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉందని భారత సైన్యాధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవణే అన్నారు. ఆర్మీడే సందర్భంగా సైన్యాధిపతి విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. గడచిన సంవత్సరంలో ఎదురైన సవాళ్లు, వాటిని సైన్యం అధిగమించిన తీరును ఆయన వివరించారు. భారత సైన్యం అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటుందన్నారు. " సైన్యాన్ని కేవలం మానవశక్తికే పరిమితం చేయకుండా సాంకేతికంగా కూడా అభివృద్ధి చెందుతున్నాం. భవిష్యత్తులో ఎటువంటి సవాళ్లెదురైనా అధిగమించేందుకు కొత్తగా వస్తున్న సాంకేతికతను సైన్యంలో ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపై ఇప్పటికే ప్రణాళికలు రూపొందించాం." అని జనరల్ నరవణే తెలిపారు.గతేడాదిలో ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని విధాలుగా తమని తాము మెరుగుపరుచుకుంటున్నామన్నారు. ప్రధాని పిలుపునిచ్చినట్లుగా ఆత్మనిర్భర్ భారత్‌ను ప్రోత్సహించేందుకు ఎక్కువశాతం భారతీయ పరిశ్రమలతోనే ఒప్పందాలు తరువాయి 2లో..

మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు,
2021 HAPPY NEW YEAR
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఆళ్ళ విశ్వనాధరావు, ఆళ్ళ సావిత్రి,
ఆళ్ళ గోకుల మురళీ - వేణు, భవ్యసాయి,
నవీన్ నాయుడు, ఆళ్ళ నగేష్ - ఇందు, ప్రేమ్ నితిన్, త్రినాద్
Pro. Murali
M/s. VEERANJANEYA
BLUE STONE CRUSHERS
Sompuram, Vizianagaram Dist.

## కోవిడ్-19 వాక్సిన్ వేసేందుకు పక్కా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్

**- మొదటి విడతలో వైద్యులు,ఆరోగ్య సిబ్బందికి - జిల్లాలో 32 కేంద్రాలలో 16 తేదీన ప్రారంభం**

**- పటిష్టమైన భద్రత, ముందస్తు ఏర్పాట్లు**



విశాఖపట్నం : ఈ నెల 16వ తేదీ నుండి జిల్లాలోల ప్రారంభించే కోవిడ్ 19 వ్యాక్సినేషన్ కు ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాక్సిన్ జిల్లాకు చేరాయని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడతలో వైద్యులు, వైద్య సిబ్బంది కి వేయడం జరుగుతుందని చెప్పారు.

నియోజకవర్గానికి రెండు కేంద్రాలు చొప్పున జిల్లాలో మొత్తం 32 కేంద్రాలలో ఉదయం గం .9.00 నుండి సాయంకాలం గం . 5.00 వరకు కోవిడ్ యాప్ లో నమోదు చేసుకున్న ఆరోగ్య సిబ్బంది కి మాత్రమే వేయడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్.ఐ. లతో కోవిడ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన సిబ్బందిని నియమించుకొని పగడ్బందీగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యాక్సిన్ శుక్రవారం నాటికి సంబంధిత కేంద్రాలకు చేరేలా చూడాలని, ప్రణాళిక ప్రకారం వ్యాక్సిన్ ను కేంద్రాలకు చేరవేయాలి అన్నారు. వ్యాక్సినేషన్ కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ సౌకర్యం తప్పక ఉండాలన్నారు. కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, అంబులెన్స్, ఏఈఎఫ్ఐ కిట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. నిబంధనల ప్రకారమే వ్యాక్సిన్ వేయాలని, కోవిడ్ యాప్ లో లేనివారికి వేసినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. వేక్సినేషన్ కొంతకాలంపాటు కొనసాగుతుందని, 17వ తేదీ నుంచి జిల్లాలో 222 కేంద్రాలలో వ్యాక్సినేషన్ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, ఐటీడీఏ పీవో ఎస్. వెంకటేశ్వర్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సూర్యనారాయణ, జీవీఎంసీ అదనపు కమిషనర్లు సన్యాసిరావు ఆశాజ్యోతి, జిల్లారెవిన్యూ అధికారి ప్రసాదు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు విశ్వేశ్వరరావు, సూర్యకళ,పెంచల కిషోర్, అనిత, పద్మలత, జోనల్ కమిషనర్లు, ఏ సి డి పి డి శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్ రావు, జివిఎంసి వైద్యాధికారి డాక్టర్ శాస్త్రి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జీవన్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## గాల్వన్ యోధులకు చక్ర పురస్కారాలు !



న్యూఢిల్లీ: గత ఏడాది జూన్ 15వ తేదీన లడాఖ్ సరిహద్దుల్లో .. భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణ జరిగింది. గాల్వన్ లోయలో జరిగిన ఆ ఘర్షణలో 20 మంది భారతీయ సైనికులు వీర మరణం పొందారు. చైనా వికృత దాడిలో అమరులైన వారిలో తెలంగాణకు చెందిన కల్నల్ సంతోష్‌బాబు కూడా ఉన్నారు. ఈ సారి రిపబ్లిక్ డే రోజున యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులకు ఇచ్చే చక్ర అవార్డులను ప్రదానం చేసేందుకు కేంద్రం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. 16వ బీహార్ రెజిమెంట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సంతోష్ బాబు గాల్వన్ దాడిలో అమరుడైన విషయం తెలిసిందే. అయితే ఆయనకు పరమవీర చక్ర అవార్డును ఇచ్చే తరువాయి 2లో..

## డిజిటల్ రుణాలపై ఆర్‌బీఐ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: ఇటీవల కాలంలో ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న డిజిటల్ రుణాల దారుణాలను నివారించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) రంగంలోకి దిగింది. దీనిపై అధ్యయనం చేసేందుకు వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసింది. రుణ యాప్‌లు, ఇతర డిజిటల్ రుణాలను ఈ గ్రూప్ పరిశీలిస్తుంది. అంతేకాకుండా, డిజిటల్ రుణాల లోటుపాట్లపై కూడా అధ్యయనం చేస్తుంది.

"ఆర్థికరంగంలో వివిధ డిజిటల్ పద్ధతుల ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడమనేది స్వాగతించదగినది. దీని వల్ల ప్రయోజనాలు ఉన్నట్లే కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. దీన్ని సమన్వయం చేయాల్సిన అవసరం ఉంది. డేటా భద్రత, ప్రైవసీ, విశ్వసనీయత, వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకు తగిన విధంగా నియమ, తరువాయి 2లో..




Star Facilities with Economic Price
@999/-
Centrally located with good hospitality
• 32 " LED TV with USB drive
• E-Safe Locker
• Coffee / Tea Maker
• WIFI Internet
• 24 Hrs running hot/cold water
• Lift facility
• Standby Generator
• Complimentary Mineral Water Bottle
Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers,
Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555



# జిల్లాకు చేరిన కోవిడ్ వ్యాక్సిన్

## సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు



శ్రీకాకుళం : మొదటి విడతకు సంబంధించిన కోవిడ్ వ్యాక్సిన్స్ జిల్లాకు చేరాయని సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో కరోనా రోగులకు సేవలు అందించిన వైద్య సిబ్బందికి మొదటి విడతలో కోవిడ్ వ్యాక్సినేషన్ చేయాలని ప్రభుత్వం సంకల్పించిన సంగతి విదితమే. అందులో భాగంగా 2,650 కోవిడ్ వ్యాక్సిన్లు బుధవారం ఉదయం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయానికి చేరుకున్నాయి. వాటిని సంయుక్త కలెక్టర్ స్వయంగా పరిశీలించి భద్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మొదటి విడతగా 2,650 కోవిడ్ వ్యాక్సిన్లు వచ్చాయని, వీటి ద్వారా 26,500 మందికి డోసులు వేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఇప్పటికే ఫేజ్- 1లో 21,980 మంది వైద్య సిబ్బందిని ఆన్ లైన్ నందు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. కోవిడ్ వ్యాక్సిన్ నిల్వచేసేందుకు జిల్లాలో 18 కేంద్రాలను ఎంపికచేయడం జరిగిందని, కోవిడ్ వ్యాక్సిన్ వినియోగంపై సంబంధిత సిబ్బంది శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 18 కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది,సామాగ్రిని సిద్ధం చేయడం జరిగిందని, ఈ నెల 16న ప్రశాంత వాతావరణంలో ఈ 18 కేంద్రాలలో మొదటి విడత కోవిడ్ వ్యాక్సిన్ ఆరోగ్య సిబ్బందికి వేయడం జరుగుతుందని జె.సి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె.సి.చంద్రనాయక్, అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.జగన్నాధరావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ఎల్.భారతి కుమారీదేవి, బాల స్వాస్థ్యాఆరోగ్య కార్యక్రమం సమన్వయ అధికారి డా. కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఇళ్ల పట్టాలకు రాక్షసుల్లా అడ్డుతగులుతున్నారు..

విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వినకుండా దేవుళ్ళతో ఆటలాడుకోవాలని చూస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. విగ్రహాలు ధ్వంసం వెనుక దాగివున్న కుట్రను త్వరలో ఛేదిస్తామని, ప్రభుత్వం దానిపై సిట్ వేసిందని సజ్జల పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత అమ్మఒడి పథకానికి అడ్డు తగిలేందుకు చంద్రబాబు తన అనుంగ అనుచరుడైన నిమ్మగడ్డ రమేష్ ను మరోమారు తెరమీదకు తెచ్చారని, కానీ వారి పాచికలు పారలేదని సజ్జల పేర్కొన్నారు. ఏకపక్షంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని భావించిన నిమ్మగడ్డకు కోర్టు అక్షింతలు వేసిందని అన్నారు. ఈ వరుస పరిణామాలన్ని గమనిస్తే ప్రజల దృష్టి మరల్చేందుకు చంద్రబాబే కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నారన్న విషయం స్పష్టమవుతోందని తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తుంటే చంద్రబాబు నాయకత్వంలోని దుష్టశక్తులు కుట్రలకు పాల్పడుతూ ప్రజాసంక్షేమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు.

## గాల్వన్ యోధులకు చక్ర పురస్కారాలు !

అవకాశాలు ఉన్నాయి. సాధారణంగా యుద్ధ యోధులకు ఇచ్చే అవార్డులను ఈసారి బీహార్ రెజిమెంట్‌కు ప్రధానం చేసేందుకు ఆర్మీ ఉన్నత శ్రేణి అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యుద్ధ సమయాల్లో ఇచ్చే చక్ర అవార్డుల్లో.. అత్యుత్తమైంది పరమ్‌వీర్ చక్ర. ఆ తర్వాత మహావీర్ చక్ర, వీర చక్ర అవార్డులను కూడా ఇస్తారు. ఇక పీస్‌టైం గ్యాలంట్రీ అవార్డుల్లో అశోక చక్ర, కీర్తి చక్ర, శౌర్య చక్రలు ఉన్నాయి.

## సైన్యం అన్నింటికీ సిద్ధంగా ఉంది : భారత ఆర్మీ చీఫ్

చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పాకిస్థాన్, చైనాలతో ఉన్న ఉద్రిక్తతల గురించి సైన్యాధిపతి మాట్లాడుతూ.. పాకిస్థాన్ సహకారంతో జరిగే ఉగ్రదాడులను ఇకపై ఉపేక్షించేది లేదన్నారు. లద్దాఖ్ సరిహద్దుల్లో చైనా అనేక నిర్మాణాలు చేపట్టిందన్నారు. పాకిస్థాన్-చైనా కలిసి భారత్‌ను ఎదుర్కొనే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. టిబెట్ ప్రాంతంలోకి వచ్చిన బలగాలు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. చైనాతో సంబంధాలు గతేడాది ఉన్నట్లే ఉన్నాయన్నారు.

## టీకాలపై ఆప్షన్ లేదు !

ఒకదాన్ని ఎంచుకునే ఆప్షన్ ప్రజలకు ప్రస్తుతానికి ఉండబోదని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టంచేసింది. అనేక దేశాల్లో ఒకటి కన్నా ఎక్కువ టీకాలు సరఫరా అవుతున్నప్పటికీ ఎక్కడా ప్రజలకు ఇలాంటి ఎంపిక స్వేచ్ఛను ఇవ్వలేదని ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషన్ వెల్లడించారు. రెండు డోసులను 28రోజుల వ్యవధిలో తీసుకోవాలని, వ్యాక్సిన్ తీసుకున్న 14రోజుల తర్వాతే వాటి ప్రభావం ప్రారంభమవుతుందని తెలిపారు. అప్పటివరకు కొవిడ్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ఈ రెండు వ్యాక్సిన్‌లు వేల మందిపై పరీక్షించారని, అవి సురక్షితమైనవేనని నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.పాల్ స్పష్టంచేశారు. భారతీయ వ్యాక్సిలన్నీ సురక్షితమని, సమర్థవంతంగా పనిచేస్తాయని, ప్రజలు వాటిని నిస్సంకోచంగా పొందవచ్చని సీరం ఇన్‌స్టిట్యూట్ సీఈఓ అదర్ పూనావాలా పేర్కొన్నారు. ఇదిలాఉంటే, భారత్‌లో కరోనా వ్యాక్సిన్ పంపిణీ ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొవిషీల్డ్ టీకాలు దేశవ్యాప్తంగా నిర్ధేశించిన ప్రాంతాలకు తరలించగా, కొవాగ్జిన్ టీకాల రవాణా ప్రారంభమైంది.

## డిజిటల్ రుణాలపై ఆర్‌బీఐ కీలక నిర్ణయం

నిబంధనలు తయారు చేయాలి' అని ఆర్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల కాలంలో డిజిటల్ రుణాలను ఇచ్చే వేదికలు/ మొబైల్ యాప్స్ వాడకం వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని ఆర్‌బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇలాంటి చర్యలను నివారించేందుకు వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వర్కింగ్ గ్రూప్ డిజిటల్ రుణాల లోటుపాట్లను అధ్యయనం చేస్తుందని తెలిపింది. గూగుల్ ప్లే స్టో నిబంధనలను ఉల్లంఘిస్తూ 10కి పైగా డిజిటల్ యాప్‌లు రుణాలను మంజూరు చేస్తున్నాయి. వీటి ద్వారా రుణాలు పొంది, వడ్డీలు పెరిగిపోవడంతో కట్టలేక పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం.

## మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా నివాసం వద్ద భోగి పండగ



మద్దిలపాలెం : రాష్ట్ర మంతా బోగభాగ్యాలతో, సుఖ సంతోషాలతో బోగి పండగను తెల్లవారు జామున పిడకలు, కలపతో గత స్మృతులు మరచి కొత్త ఉషస్సుతో కుటుంబమంతా ఆనం దంగా జరుపుకొని, పాడి రైతులు, కర్షకులు, సంతో షలూ వెల్లు విరియాలని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి వర్యులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు ఆకాంక్షించారు.

## జాతీయస్థాయి పోటీల్లో హోరాహోరీగా తలపడుతున్న ఒంగోలు జాతి ఎడ్లు

గుడివాడ : ధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబండ లాగుడు ప్రదర్శన పోటీల్లో వివిధ విభాగాల్లో ఒంగోలు జాతి ఎడ్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. గత మూడు రోజులుగా రెండు పళ్ళు, నాలుగు పళ్ళు, ఆరు పళ్ళు, సేద్యపు విభాగంలో ప్రదర్శన పోటీలను నిర్వహించారు. బుధవారం సబ్ జూనియర్స్ విభాగంలో జరిగిన ప్రదర్శన పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. రైతులు, ఔత్సాహికుల హర్షధ్వానాల మధ్య ఎడ్లు ఉత్సాహభరితంగా బండను లాగుతూ అలరించాయి. ప్రదర్శన పోటీలను చూసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున కే.కన్వెన్షన్ గ్రౌండ్‌కు రైతులు, ఔత్సాహికులు చేరుకుంటున్నారు. వీరంతా బండ లాగుడు ప్రదర్శనను వీక్షించేందుకు భారీ గ్యాలరీలను ఏర్పాటు చేశారు. దీంతో పాటు ప్రత్యక్షంగా వీక్షించేలా భారీ స్క్రీన్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పోటీలో పాల్గొనేందుకు వచ్చే ఒంగోలు జాతి ఎడ్లు, వాటి యజమానులకు కే.కన్వెన్షన్‌లో భోజన వసతి సౌకర్యాలను కల్పించారు. పశువుల కోసం ప్రత్యేకంగా టెంట్‌లను కూడా వేశారు. పోటీల ప్రారంభానికి ముందుగా ఎడ్ల జతల యజమానుల సమక్షంలో డ్రా తీసి, అక్కడ వచ్చే నెంబర్ ఆధారంగా ఎడ్ల జతలు తలపడుతూ వస్తున్నాయి. పోటీకి ముందుగానే పశు పోషకులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్ఞాపికలను బహుకరిస్తున్నారు.

## పాడిరైతుల అభివృద్ధికి హెరిటేజ్ డెయిరీ కృషి

### - మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : పాడిరైతుల అభివృద్ధికి హెరిటేజ్ డెయిరీ కృషి చేస్తుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు . మండలంలో బుధవారం గొర్లెదర్మవరం గ్రామంలో హెరిటేజ్ డెయిరీ కి పాలు సరఫరా చేసే 56 మంది పాడిరైతులకు 3.31 లక్షల రూపాయల సంక్రాంతి బోనస్ ఆయన చేతులు మీదుగా అందజేశారు. అలాగే రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో 35 మంది పాడిరైతులకు సంక్రాంతి బోనస్ 2.21 లక్షల రూపాయలను, స్టీల్ బేసిన్లు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కూండ్రపు శేషు మాట్లాడుతూ పాడిరైతులు అందరూ సంక్రాంతి పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు జి శ్రీనివాసరావు, ఎస్. మహలక్ష్మి తదితర రైతులు పాల్గొన్నారు.



**ఆంధ్రుల అందాల నటుడు నటభూషణ్ శోభన్ బాబు 85వ జయంతి ని పురస్కరించుకొని శోభన్ బాబు సేవ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న అభిమాని చందు సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శోభన్ బాబు సేవ సంఘం అధ్యక్షులు నందవరపు సోములు ఇంకా గోపాలపట్నం కళా పీఠం సభ్యులు.**

## జిల్లాకు చేరిన కోవిడ్-19 వ్యాక్సిన్

కాకినాడ : జిల్లాలో కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియకు సంబంధించి 47 వేల డోసుల కొవిడ్ వ్యాక్సిన్ జిల్లాకు వచ్చిందని జిల్లా ఇన్‌ఛార్జి వైద్యాధికారి డా.ప్రసన్న కుమార్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ వ్యాక్సిన్ స్టోరేజ్ కేంద్రం నుంచి బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు జిల్లా వ్యాక్సిన్ స్టోరేజ్ సెంటర్ కాకినాడ వైద్యాధికారి కార్యాలయానికి వ్యాక్సిన్ వచ్చిందన్నారు. ఈ నెల 14 నుంచి జిల్లాలో గుర్తించిన 190 వ్యాక్సినేషన్ కేంద్రాలకు కొవిడ్ -19 వ్యాక్సిన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ ను నిల్వ చేసేందుకు అన్ని సదుపాయాలు ఇప్పటికే సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.అరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బి.ఎ, బి.కాం మరియు బీ.ఎస్.సిలో చేరగోరు విద్యార్థినీ, విద్యార్థులు ఆన్‌లైన్ లో ఈనెల 17వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

భీమునిపట్నం : స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2020 -2021 సంవత్సరం నకు మొదటి సంవత్సరం బిఎ, బికాం మరియు బీఎస్‌సి లో చేరగోరు విద్యార్థినీ, విద్యార్థులు ఆన్ లైన్ లో ఈనెల 17వ తేదీ లోపు రిజిస్ట్రేషన్, వెబ్ ఓపెన్ పూర్తి చేసుకోవాలనీ ప్రిన్సిపాల్ గ్లో రీ దయాకుమారి తెలిపారు. గడువు తేదీ ముగిసిన తరువాత కళాశాలలో స్పాట్ అడ్మిషన్ నందు చేరిన విద్యార్థులు కు ప్రభుత్వ రాయితీలు ఉండవనీ తెలిపారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు వెబ్ ఓపెన్ లో ఎస్.వి ఎల్. ఎన్.ఎస్ గవర్నమెంట్.డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకున్న వారికి మెరిట్ మరియు రిజర్వేషన్ ప్రకారం సీట్లు లభించనున్నట్లు తెలిపారు. కళాశాలలో ఎన్ సి సి విభాగంలో స్త్రీ, పురుషులకు కలదనీ, ఇంకా ఎన్ ఎస్ ఎస్, స్కిల్ డెవలప్మెంట్,జెకెసి కోర్సులు కూడా ఉన్నట్లు ఆమె తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఒంగోలు జాతి మనుగడ సాధ్యం

### - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని - సేద్యపు విభాగంలో విజేతలకు నగదు బహుమతులు



గుడివాడ : ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఒంగోలు జాతి పశువుల మనుగడ సాధ్యమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అభిప్రాయ పడ్డారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడ లింగవరం రోడ్డులోని కే.కన్వెన్షన్‌లో ఎన్టీఆర్ టూ వైఎస్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబండ లాగుడు ప్రదర్శన పోటీల్లో భాగంగా సేద్యపు విభాగంలో మొదటి తొమ్మిది స్థానాల్లో నిలిచిన విజేతలకు ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీమోహన్, కైలే అనిల్‌కుమార్, అబ్బయ్యచౌదరిలతో కలిసి మంత్రి కొడాలి నాని నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఒంగోలు జాతి పశువులకు ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లని, ఈ జాతి పశువులను 1863వ సంవత్సరంలో బ్రెజిల్ దేశం దిగుమతి చేసుకుందన్నారు. ప్రస్తుతం ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఒంగోలు జాతి పశువుల పైనే ఆధారపడి ఉండడాన్ని బట్టి ఆ పశుసంపద వల్ల చేకూరే ప్రయోజనాలను అర్థం చేసుకోవచ్చన్నారు. పూర్వం వ్యవసాయంలో ఒంగోలు జాతి పశువుల అవసరం ఉండేదని, ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. పశు ఆధారిత వ్యవసాయం ప్రతి రైతు లక్ష్యం కావాలన్నారు. ఒంగోలు జాతి పశు పోషకులను ప్రోత్సహించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. దాణా, ఆర్థికసాయం వంటి విషయాలను సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ఇదిలా ఉండగా సేద్యపు విభాగంలో తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన పులగం త్రిషజ్ఞరెడ్డి ఎడ్ల జత నిర్ణీత సమయంలో 4,480అడుగుల మేర బండను లాగి మొదటి స్థానంలో నిలిచింది. అలాగే ద్రాక్షేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన కానాల వెంకటరెడ్డి ఎడ్ల జత 4,143అడుగుల మేర బండను లాగి రెండవ స్థానంలో, గంపలమానుదిన్నెకు చెందిన కుందూరు రాంభూపాల్ ఎడ్ల జత 3,986అడుగుల మేర బండను లాగి మూడవ స్థానంలో, దుమ్మాలపాడుకు చెందిన శిరిగిరి విజయలక్ష్మి ఎడ్ల జత 3,905అడుగుల మేర బండను లాగి నాల్గవ స్థానంలో, కర్నూలు జిల్లా కొడమూరుకు చెందిన కొత్తపల్లి దుబ్బన్న, పెదకొట్టాలకు చెందిన చింతపల్లి వికాస్‌రెడ్డిల ఎడ్ల జత 3,800అడుగుల మేర బండను లాగి ఐదవ స్థానంలో, గుంటూరు జిల్లా దమ్మాలపాడుకు చెందిన శిరిగిరి కుమారి ఎడ్ల జత 3,699అడుగుల మేర బండను లాగి ఆరవ స్థానంలో, కొల్లిపరకు చెందిన నాగప్రకాష్‌రెడ్డి ఎడ్ల జత 3,694అడుగుల మేర బండను లాగి ఏడవ స్థానంలో, గుంటూరు జిల్లాకు చెందిన చిన్నశివ పరమేశ్వరరెడ్డి ఎడ్ల జత 3,622అడుగుల మేర బండను లాగి ఎనిమిదవ స్థానంలో, దోకవారిపల్లెకు చెందిన విద్యాఓబుల్‌రెడ్డి ఎడ్ల జత 3,619అడుగుల మేర బండను లాగి తొమ్మిదవ స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.50వేలు, రూ.45వేలు, ర రూ.40వేలు, రూ.35వేలు, రూ.30వేలు, రూ.25వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేల నగదు బహుమతులను అందజేయడం జరిగింది.

## హిందూ ధర్మాన్ని రక్షించుకుందాం



దేవరాపల్లి : ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని రక్షించుకునేందుకు ముందుకు రావాలని భక్తి భజన బృందం శ్రీను స్వామి అన్నారు. హిందూ దర్మం పరిరక్షణ భాగంగా సమరసత సేవా ఫౌండేషన్ డైరెక్షన్ లో చిననందిపల్లి భజన బృందంలో గురువుగా వ్యవహరించిన స్వామి శ్రీనుకు గ్రామ భజన బృందం సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ పాల్గొని భోగి పండుగను సంబరంగా జరుపుకున్నారు.

# ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో భోగి సంబరాలు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజక వర్గ పార్టీ కార్యాలయం వద్ద ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆదేశాలు మేరకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కటారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో భోగి సంబరాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొ రేటర్ బులుసు జగదీష్, వైస్సార్ పార్టీ అభ్య ర్థులు అల్లు శంకర రావు, రెయ్యి వెంకట రమణ, మరియు రాఘవులు, సునీల్, అనిల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంలో నగర సంకీర్తనలు



సింహాచలం : ధనుర్మాసం భోగి పర్వదినాన్ని పురష్కరించుకొని చింతలఅగ్రహారం, గవరపాలెం కొలనిలో నగర సంకీర్తనలతో ప్రతిధ్వనించిది. గోపాలకృష్ణ గీతమందిరం సంఘం ఆధ్వ ర్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు నగరసంకీర్తనలు నిర్వహించనట్లు సంఘం ప్రతి నిధులు తెలిపారు. సీతా రామ సమేత పరివార చిత్ర పటానికి పుష్పమాలతో చక్కగా అలంకరణ చేసి పురవీధులో రామనామ స్మరణలతో సంకీర్త నలు, భజనలు చేశారు. భక్తులు వీధులలో మంగళ హరతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల సూర్య అప్పారావు, బోడ్డేటి శ్రీను, మెట్టయ్య, యస్.బాబు రావు, ఆళ్ల నాగేశ్వరరావు, సత్తిబాబు పలువురు పాల్గొన్నారు.

# స్మశానవాటికలో నూతన వస్త్రాలు పంపిణీ



విశాఖపట్నం : సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మెన్ వానపల్లి రవికుమార్ బుధవారం సాయంత్రం జ్ఞానపురం హిందూ స్మశానవాటికలో పనిచేస్తున్న కార్మికులకు, కాటి కాపరు లకు సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా...

ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా ఇందులో పని చేస్తున్న సిబ్బందికి, కాటికపరులకు నూతన వస్త్రాలు అంద జేయడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. వీరికి సేవ చేయడం పూర్వ జన్మ సుకృతంగా భవిస్తూ తమకు ఇలాంటి అవకాశం లభించడం అదృష్టంగా ఉందన్నారు. మానవతా దృక్పథంతో వీరికి సేవ చేస్తున్నానని మున్ముందు మరింత సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

# గోదా రంగనాధుల కళ్యాణోత్సవం

భీమునిపట్నం : భీమిలీ తగరపువలస రోడ్ లో ఉన్న ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం గోదా రంగనాధుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ ఉత్సవములో ఆలయ ధర్మ కర్తలు కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల. సూర్యనారాయణమూర్తి, భానోజీరావు, శ్రీనివాసరావు ట్రస్టీ తాతాజీ ఆలయ అర్చకులు శ్రీ. పురాణం శేషా చార్యులు, విష్ణు,ఆలయ సభ్యులు మరియు భీమునిపట్నం తహశీల్దార్ వెంకట ఈశ్వరావు దంప తులు మరియు భక్తులు పాల్గొన్నారు. అలాగే కృష్ణా కో లనీ లో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర. స్వామి దేవాలయం లో గోదా రంగనాధుల కళ్యాణోత్స వం ఘనంగా నిర్వహించారు.



# పాడి రైతులకు పండగ బోనస్ పంపిణీ



దేవరాపల్లి : మండలంలోని ఎం. అలమండ గ్రామంలో విశాఖ డైరీ -1 పాడి రైతులకు పండగ బోనస్ పంపిణీ చేసినట్లు డైరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ తెలిపారు. మండలంలోని ఎం. అలమండ గ్రామంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది.196 మందికి స్టీల్ పాత్రలతో పాటు 210 మందికి రైతులకు ఐదు లక్షల పదివేల 177 రూపాయల చప్పున రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, డైరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ రాము, సూపర్వైజర్ గోవింద రావు సంస్థ అధ్యక్షులు సిరికి కృష్ణమాచారి, రొంగలి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

## అరుకు జెడ్పీటీసీ అభ్యర్థిని రోషిణి



అరకులోయ : అరకు నియోజకవర్గ ప్రజలంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సుభిక్ష పాలనతో,ఎంతో సంతోషంగా ఉన్నారని,ఆంధ్ర రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను వర్గ, భేదా తారతమ్యాలు లేకుండా స్థానిక గిరిపుత్రుడు అరుకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ పాలన ఆధ్వర్యంలో అందరికీ చేరాయని, తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. స్వీట్ బాక్స్ ను స్థానిక అరుకు జెడ్పిటిసి అభ్యర్థిని శెట్టి.రోషిణి అందించి, భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో...

అరకు పార్లమెంట్ జిల్లా ఏస్టీ సెల్ అధ్యక్షులు కమిడి అశోక్,బిసి వర్గాల డైరెక్టర్ పి.అప్పారావు,జిల్లా ఏస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దురియా ఆనంద్ కుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురుమూర్తి,పార్టీ నాయకులు బూర్జ హస్తిన కుమార్ పార్టీ నాయకులు బాలరాజు, శెట్టి.రామరావు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కర్రీ అప్పలస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాలు పంపిణీ



సింహాచలం : శ్రీ కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 98 వార్డ్ లో కాపు వీధిలో సంక్రాంతి పండగ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు కర్రీ అప్పలస్వామి ఆర్థిక సహాయంతో ఎటువంటి జీవనాధారం లేని నిరుపేదలైన పది మంది వృద్ధురాలు లకు చీరలు, దుప్పట్లు, పండ్లు మరియు నిత్యవసర వస్తువులైన బియ్యం, కందిపప్పు, నూనె, పంచదార, చింతపండు, సబ్బులు, షాంపూలు మొదలగు వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టీ అధ్యక్షులు శ్రీ కర్రీ అప్పలస్వామి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా తలచి కరోనా విపత్తు ప్రారంభం నుండి 108 రోజులు నిరంతరం ప్రజలకు ట్రస్ట్ ద్వారా సేవలు అందిం చామన్నారు. రానున్న రోజుల్లో పేదలకు మరింత సేవ చేయ డానికి గ్రామంలో ఉన్న యువ కులు, పెద్దలు సహకారంతో మరిన్ని సేవా కార్య క్రమాలు చేయడానికి ట్రస్ట్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి సత్తిబాబు, అడవివరం సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు లోగిస గణేష్, ఎన్ని భాస్కర్ రావు, సిడగం శివ, బంటుమిల్లి సురేష్, మునస నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకగా వైశ్వరాజు జ్యూయలర్స్ వారు పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



విశాఖపట్నం : భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని, సామాజిక భాధ్యతగా వైశ్వరాజు జ్యూయలర్స్ వారు సంక్రాంతి కానుకగా, అప్పుఘర్ ప్రాంతము లోని పేదలకు రైస్- 5 కేజీలు, సాల్ట్ ప్యాకెట్, అరకిలో చొప్పున ఆయిల్, కందిపప్పు, పెసరపప్పు, మైదాపిండి, మినపపప్పు, గోదుమపిండి, పంచదారని ప్యాకెట్ల రూపములో 100 మందికి పైగా ఎంవీపీ కాలనీ లోని, వారి బ్రాంచు నందు పంపిణీ చేయడము జరిగినది. తన తండ్రి అయిన ఫల్గుణ రాజు వైశ్యరాజు కోరిక మేరకు ఈ కార్యక్రమమును చేపట్టినారు. వైశ్యరాజు జ్యూయలర్స్ మేనే జింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరిరాజు మాట్లాడుతూ...

రానున్న రోజులలో యింకా ఎన్నో మంచి కార్యక్రమములు చేపట్టుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమ ములో మిగతా డైరెక్టర్స్ అయిన వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు ఈ కార్య క్రమములో ఎంవీపీకాలనీ కళింగ వైశ్య వైల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెంటా చంద్రభూషణరావు పాల్గొని, ఈ సంక్రాంతి కానుకను అందరికి అందజేశారు. మరెన్నో సామాజిక కార్య క్రమములతో రానున్న రోజులలో వైశ్యరాజు జ్యూయలర్స్ వారు ముందు వుంటారన్ని తెలియజేశారు.

# సాయిబాబా ఆలయంలో ముగిసిన ప్రత్యేక పూజలు



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వ వార్డు పీఎం పాలెం చివర బస్ స్టాప్ వద్ద కొలువు దీరిన శ్రీ పద్మసాయి షిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం నుండి జరుగుతున్న ప్రేత్యేక పూజలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనువాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రతి ఏటా సంక్రాంతికి ముందు ప్రేత్యేక పూజలు నిర్వహిస్తున్నామని అలాగే ఈ సంవత్సరం నిర్వహించా మన్నారు, అందులో భాగంగా మంగళవారం ఘనంగా భస్మాభిషేకం అలాగే బుధవారం వివిధ రకాల పూలతో పూలాభిషేకం నిర్వహించామని, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తులు కార్యక్రమంలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఎన్ఎస్ చంద్రరావు, గొల్లంగి ఆనంద బాబు, పిన్నింటి రాంబాబు, ప్రసాద్, బలరాం,గిరి,వర్మ, నారా యణరావు, అప్పయలింగం తది తరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్
దిగువ తెలిపిన టెండర్లు వెబ్‌సైట్ www.ireps.gov.in లో అప్‌లోడ్ చేయబడినవి.
టెండరు నం. 30215001, పనిపేరు: 25 KV సింగిల్ పోల్ వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్. పరిమాణం: 275 నం.లు, అంచనా విలువ: రూ. 27,85,750/-, బయానా: రూ. 55,720/-
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 08.02.2021న 1500 గం.కు
సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-491/L/20-21

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నం. eT-HQ-WAT-27-2020, తేది: 07.01.2021
పనిపేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్/ఎస్టేట్-I/వాల్తేరు పరిధిలోని రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్ వద్ద లిఫ్ట్ ఏర్పాటుచేయుట.
పని సుమారు విలువ (రూ.): రూ. 14,41,343.76, బయానా: రూ. 28,800/-, పని పూర్తిచేయవలసిన కాలం: 04 (నాలుగు) నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 02.02.2021న 1330 గం.కు
సంస్థ లెటర్‌హెడ్ పైన ఇవి దాఖలు చేయబడి మరియు సకాలంలో అందినప్పటికీ అట్టి ఇ-టెండర్లకు సంబంధించి పోస్ట్/ కొరియర్/ ఫ్యాక్స్ ద్వారా లేదా స్వయంగా పంపిన మాన్యువల్ ఆఫర్లు ఏవీ స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు అన్ని చెల్లుబాటు కానివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా ఖచ్చితంగా తిరస్కరించబడును.
గమనిక: కాబోరు టెండరుదార్లు ఈ టెండరు కోసం జారీ చేసిన ఏదైనా మార్పులు/ సవరణలు గమనించుటకు టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందు వెబ్‌సైట్‌ను తిరిగి చూడవలసిందిగా సూచించబడుతున్నారు.
ఇ-టెండరు డాక్యుమెంట్స్‌తోసహా పూర్తి సమాచారం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లో లభించును.
డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg), వాల్తేరు
PR-488/L/20-21

# విజయభాను సంపాదకీయం

## ఆధార్‌తో గోప్యతకు భంగమా?

వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో 'స్లాట్ బుకింగ్'తో సహా రిజిస్ట్రేషన్ల సమయంలో ఆధార్ కార్డు అడగడం సరైంది కాదని, వెంటనే దీన్ని ఆపాలని హైకోర్టు సూచించింది. ఆధార్ కార్డు సమస్య తేలే దాకా వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్‌తో సహా, పీటీఐఎన్ నెంబర్ కోసం దరఖాస్తులో కూడా ఆధార్ అడగవద్దని తెలిపింది. దీంతోవ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరోసారి నిలిచిపోయింది. ఆధార్‌పై కోర్టుల తీర్పులు కొత్తవి కావు. గత పదేండ్లుగా ఆధార్‌పై ప్రజల అభ్యంతరాల మీద హైకోర్టులతో సహా సుప్రీంకోర్టు వరకు అనేక తీర్పులు వచ్చాయి. పాలనా వ్యవహారాల్లో, ఆర్థిక వ్యవహారాల్లో ఆధార్‌ను తప్పనిసరి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టివేశాయి. కానీ, ఆ తర్వాత ప్రభుత్వాలు చేసిన విజ్ఞప్తి మేరకు సంక్షేమ పథకాల అమలులో ఆధార్‌నుఅనుమతిస్తూ సుప్రీం మరో తీర్పునిచ్చింది. రకరకాల వ్యవహారాల్లో ఆధార్ వాడటాన్ని ఐచ్ఛికంగా మాత్రమే భావించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సారాంశం.

ఆధార్ అనుసంధానాన్ని కొందరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆలోచించాలి. మొదట 2004లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంలో ఈ ఆధార్ ప్రస్తావన వచ్చింది. (అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ వ్యతిరేకించింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నది) రెండవ సారి అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వంలో 2010 నుంచి ఆధార్ జారీచేయడం మొదలైంది. దేశ పౌరులకు రకరకాల గుర్తింపుకార్డుల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, దేశంలో ప్రతి మనిషికి ఒక యూనిక్ ఐడెంటిటీ నెంబర్ ఉండాలని ప్రభుత్వం భావించింది. ఇందులో తప్పు లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో దేశ పౌరసత్వంతో పాటు ఇలాంటి గుర్తింపు కార్డులున్నాయి. ఈ క్రమంలోనే ఆధార్ విషయమై దేశంలో పెద్ద చర్చ జరిగింది. ఆ తర్వాత వీటి జారీ మొదలైంది. కానీ ఈ ఆధార్ వల్ల తమ గోప్యతకు భంగం కలుగుతుందని కొందరు కోర్టుకెక్కారు. కోర్టులు కూడా వారిని సమర్థిస్తూ ఆధార్ కార్డు జారీ నిలిపివేయకుండా, వాడకాన్ని నిషేధించింది. ఇది మరో సమస్యకు దారితీసింది.

దేశంలో సంక్షేమ పథకాల్లో లీకేజీలు చాలా ఉన్నాయి. చాలామంది ఒకరికి బదులు మరొకరు ఈ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని సుప్రీంకోర్టు ముందు ప్రభుత్వం వాదించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)లో అనర్హులు చాలామంది ఆహారధాన్యాలు తీసుకుంటున్నారని ప్రభు త్వం లెక్కలతో సహా నిరూపించింది. అలాగే చాలామంది అనర్హులు, బినామీలు దేశవ్యాప్తంగా రకరకాల పింఛన్లు పొం దుతున్నారని కూడా ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఇలాంటి సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఆధార్ అనుసం ధానానికి సుప్రీంకోర్టు అనుమతించింది. కానీ ఆ తర్వాత సెల్‌ఫోన్, సిమ్‌కార్డు తీసుకోవడానికి, బ్యాంకు అకౌంట్ తెరవడానికి ఆధార్ అవసరం లేదని తీర్పునిచ్చింది.

ఆధార్ పొందడానికి వ్యక్తి నివసిస్తున్న చిరునామాకు సంబంధించిన ఏదైనా ఒక రుజువు అడుగుతున్నారు. అలాగే ఐరిస్ టెక్నాలజీని అనుసరించి వ్యక్తి కనుపాపల ఫొటోలు సేకరిస్తున్నారు. ఆ తర్వాత మామూలు ఫొటో జత చేస్తూ ఒక యూనిక్ నెంబర్‌తో ఆధార్‌కార్డులు జారీ చేస్తున్నారు. ఆధార్‌కార్డులో ఇంతకుమించి వివరాలేమీ తీసుకోవడం లేదు. రోజువారీ ప్రభుత్వంతో అవసరం ఉన్న పేదలు ఇతర అల్పాదాయ వర్గాలు ఈ ఆధార్ గురించి ప్రశ్నించలేదు. దేశంలో అందరికంటే ముందే ఈ వర్గాల వారు చేంతాడంత లైన్లో నిలబడి ఆధార్ తీసుకున్నారు. కానీ దేశం లో ఉన్న కొందరు మేధావులు, టెక్నాలజీ తెలిసినవారు, ఆస్తిపరులు, ఆ ఆస్తులను ప్రభుత్వాలకు తెలియకుండా దాచి పెట్టుకున్నవారు కొత్త ప్రశ్నలు లేవనెత్తారు. ఇది మా వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందనేది వారి వాదన.

కోర్టులు వీరి వాదన ఆధారంగా ఆధార్ ఉనికికే ముప్పు వాటిల్లే తీర్పునిచ్చాయి. ముఖ్యంగా ఆధార్‌ను ప్రభుత్వం ఎక్కడెక్కడ అడుగుతుందో పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. దేశవ్యాప్తంగా అన్ని సంక్షేమ పథకాలకు ఆధార్ వివరాలడుగుతున్నారు. దీనివల్ల ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాల్లో ఒకే వ్యక్తి లేక ఒకే కుటుంబం రెండుసార్లు లబ్ధి పొందలేదు. కానీ సెల్‌ఫోన్‌లో సిమ్‌కార్డ్ తీసుకోవడానికి, అలాగే బ్యాంకు ఖాతా తెరవడానికి ఆధార్ అవసరం లేదన్నది. దేశంలో వంద కోట్ల మందికి పైగానే సెల్‌ఫోన్ వాడుతున్నారు. వీరిలో తీవ్రవాదులు, సంఘ విద్రోహులు కూడా ఉంటారు. వారి వివరాలు తీసుకోకుండా సెల్‌ఫోన్ ఎవరికి పడితే వారికి ఇవ్వడం వల్ల తీవ్రవాదంతో పాటు, వైట్‌కాలర్ నేరాలు పెరుగుతున్నాయి. నేర విచారణ సంస్థలు వారిని గుర్తించడం కష్టంగా ఉంటున్నది. కానీ కోర్టులు తీర్పు నిచ్చాయి కాబట్టి ఎవరు పడితే వారు సిమ్‌కార్డులు పొందుతున్నారు. ఇష్టమైనన్ని సిమ్‌కార్డులు తీసుకుంటున్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత... వివేకానందుడు

- అలరించిన.. భారతీయ సాంప్రదాయ నృత్యాలు..
- నిరుపేదలకు దుప్పట్లు, రగ్గులు, నూతన వస్త్రాలు పంపిణీ - ఘనంగా అన్నదానం



విశాఖపట్నం : శ్రీ స్వామి వివేకానందుడు.. యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్సీ మాధవ్ కొనియాడారు. విశాఖ, వన్టౌన్, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. వివేకానందుని జయం తోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్సీ మాధవ్, ద్రోణంరాజు శ్రీవాత్సవ, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, విశాఖ అన్నదాత మట్టపల్లి చలమయ్య తనయుడు, ప్రముఖ సంఘ సేవకులు మట్టపల్లి హనుమంతరావు,ప్రముఖ సంఘ సేవ కులు వైద్యులు ఎన్.ఎస్. రాజు తదితర పెద్దలు చేతులమీదుగా నిరుపేదలకు.. దుప్పట్లు, రగ్గులు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.. ఘనంగా అన్నదానం నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన భారతీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కొణతాల శ్రీను, కదిరి అప్పారావు, కంటుముచ్చు తాతారావు, డి. ఎస్. అగర్వాల్, ఇల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా జ్యోతిస్వరూపుని రథోత్సవం



గొలుగొండ : మండలంలో పాకలపాడు గ్రామంలో వేకువజాము నుండి అయ్యప్ప స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ముందుగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు అష్టోత్రం శాస్త్రోక్తంగా భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ప్రత్యేక పూలతో అలంకరించిన రథంలో స్వామి వారిని ఉంచి గ్రామ పురవీధుల్లో సంగీత వాయిద్యాలతో భక్తి గీతాలు ఆలపిస్తూ బాణా సంచా కాలుస్తూ ఆనందపరవశంతో ఊరేగించారు. వాడవాడలా మహిళలు నీళ్ళు పోస్తూ స్వామివారికి హారతులు పట్టి పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక రామాలయం వద్ద స్వామి వారికి మంగళహారతి ఇచ్చి కార్యక్రమాన్ని ముగించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి ఆశీస్సులతో భవిష్యత్ కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని సమితి సభ్యులు తెలియజేశారు.

## టీడీపీ నాయకులకు హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన బలిరెడ్డి



పరవాడ : మండలంలోని పెదముషిడీవాడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బరిలోకి దిగుతున్న గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పోర్ట్ కంట్రాక్టర్ యస్ వియల్ ఎంటర్ ప్రైజస్ బలిరెడ్డి అప్పారావు బుధ వారము పెందుర్తి టిడిపి ఇంఛార్జి బండారు అప్పల నాయుడు ని మరియు మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ ని సుమారు 100 మంది అనుచరులతో కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, న్యాయవాది బంధం వెంకట రమణ, సీనియర్ నాయకులు బోండా రాముణాయుడు, పిల్లా అప్పారావు, కోరుకొండ దేముడు, పిల్లా చిట్టిబాబు, ఆర్శి అప్పారావు, బలిరెడ్డి అప్పారావు, గొంతిన నాగేశ్వరావు, బాలిరెడ్డి సత్యారావు, బోండా అర్చిబాబు, కరణం నరసింగరావు, బళిరెడ్డి బాలరాజు, బలిరెడ్డీ నూకరాజు,అరుణ్, కృష్ణ, రవి, సతీష్, గోవిందా, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అప్పారావు, గొంతిన నాగేశ్వరావు, బాలిరెడ్డి సత్యారావు, బోండా అర్చిబాబు, కరణం నరసింగరావు, బళిరెడ్డి బాలరాజు, బలిరెడ్డీ నూకరాజు,అరుణ్, కృష్ణ, రవి, సతీష్, గోవిందా, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన 38వవార్డు వైసీపీ నాయకురాలు, జోన్-3 టిఎల్ఎఫ్ బెహరా వెంకటరత్నం



మన ప్రియతమ నాయకులు రాజ్యసభ సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి సచివాలయం సిబ్బందికి బుధవారం వాలంటీర్స్ కి మరియు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మగ వారికి బట్టలు ఆడవారికి చీరలు, ఒక క్యాలెండరు అన్నియు కలిపి బ్యాగుతో సహ పంపించడం జరిగింది. ఈ పంపించిన ఐటమ్స్ మన అభిమాన నాయకులు 27 (ఓల్డ్ 15)వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి మరియు అధ్యక్షులు శ్రీ నీలాపు సర్వేశ్వర రెడ్డి చేతుల మీద సచివాలయం సిబ్బందికి మరియు వాలంటీర్స్ కి అందించడం జరిగింది.

## వైయస్అర్ కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు



పరవాడ : పరవాడ మండలంలో పరవాడ, వెన్నెలపాలెం గ్రామంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన సంగతి అందరికీ తెలిసిందే.,ఈ యొక్క ఇళ్ల పట్టాలు లేఅవుట్ లో నీరు సదుపాయం కోసం బోర్లు వేయటానికి బుధవారము శంకుస్థాపన చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో వై.యస్.ఆర్. సి.పి పెందుర్తి నియోజకవర్గ బూత్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ బాధితులు బాసట కమిటీ కన్వీనర్ మరియు పి.యమ్.సి చైర్మన్ పైల హరీష్, వెన్నెల అప్పలనాయుడు(పెద్దింటి),చీపురువల్లి శ్రీనివాసరావు, ఆర్.డబ్ల్యు.యస్.రమణ,సి.హెచ్ హరీష్ పాల్గొన్నారు.

# బాబాను దర్శించిన యోగులు

శ్రీ సంత్ ఆసారామ్ బాపు

ఆత్మానుసంధానం పొందిన తరువాత ఆయన గురువు అనుగ్రహంతో ఆసారామ్ బాపుగా పరివర్తనం చెందారు.

ఆయన 1971లో అహ్మదాబాద్ ప్రాంతంలో పూర్వము శ్రీ కృష్ణుని గురువైన సాందీపని మహర్షి యజ్ఞం చేసిన పవిత్ర ప్రదేశంలో ఆశ్రమం నిర్మించుకొని ఒక వంక ఆధ్యాత్మికత, ఒక వంక దీనమానవసేవ ఈ రెండింటిని ప్రధాన ధ్యేయాలుగా పెట్టుకొని సాధకులననుగ్రహిస్తూ, ఆర్తులను ఆదుకొంటున్నారు. వారి ఆశ్రమంలో 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అనే మంత్రం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.

ఈనాడు దేశం మొత్తంమీద 366 ఆశ్రమాలు 1200 యోగ వేదాంత సేవా సమితులు, బాల సంస్కార కేంద్రాలు వారి పర్యవేక్షణలో విజయవంతంగా నడుస్తున్నాయి. లక్షలాది మందికి ఆధ్యాత్మిక చైతన్యం కలిగించిన గురువుగా, యోగిగా ఆసారామ్ బాపు లబ్ధ ప్రతిష్ఠులు, భక్తులు, సాధకులు, శిష్యులు ఆయనను ప్రేమగా 'బాపూజీ' అని పిలుస్తుంటారు.

ఆత్మదర్శనం పొందిన శ్రీ సతంత్ ఆసారామ్ బాపు మహాశయులు 2004వ సంవత్సరం సెప్టెంబరు 14వతేదీనాడు భగవాన్ బాబా దర్శనార్థమై ప్రశాంతి నిలయం విచ్చేశారు.

ఆ రోజు సాయంత్రం భగవాన్ బాబా ఆసారామ్ బాపూజీని ఏకాంత సంభాషణకు పిలిచి ఒక గంటసేపు వారితో గడిపారు. బాపూజీ బాబా ప్రేమకు, ఆశ్రమంలోని ప్రశాంత వాతావరణానికి ముగ్ధులై మరొక రెండురోజులు నిలయంలో గడపటానికి నిశ్చయించు కున్నారు. వారి రాకవల్ల బాబా ఎంతో ఉల్లాసంగా ఉన్నారు. 15వతేదీ సాయంత్రం బాబా మరల వారిని ఇంట ర్వ్యూ గది లోనికి పిలిచి ఒక గంటసేపు వారితో గడిపారు.



అనంతరం సాయి కుల్వంత్ హాలులో వేదికపై ఒక కుర్చీ కుషన్‌తో ఏర్పాట యింది. ఒక చక్కని సమావేశం జరగబోతున్నదని అందరికీ అర్థ మయింది. ఆసారామ్ బాపు ఇంటర్వ్యూ గది నుంచి వచ్చి వేదికపై ఆ కుర్చీ దగ్గర నిలబడ్డారు. బాబా రాక కోసం. బాబా వచ్చి బాపూజీని కూర్చోమన్నారు. కాని వారు కూర్చోలేదు. బాబా తమ సింహాసనంలో కూర్చున్న తరువాతనే బాపూజీ తమ కుర్చీలో కూర్చున్నారు.

ఆసారామ్ బాపు ప్రకాశవంతంగా, ప్రశాంతంగా, నిర్మలంగా, ఆధ్యాత్మిక వర్చస్సుతో అలరారుతూ తమలో తాము నవ్వుకొంటూ ఉన్నారు. వేదికపై తమ ప్రియతమ భగవాన్‌తో పాటు, వారి విశిష్టమైన ఉపకరణంగా ఉన్న ఒక యోగి పుంగవుడు కూడా ఆసీనులై ఉండటం చూసిన విద్యార్థులకు, భక్తులకు ఎంతో ఆనందం కలిగింది. బాబా ఆదేశంపై బాపూజీ ముందు మైక్ అమర్చారు.

వైస్ ఛాన్సలర్ ఆసారామ్ బాపు మహోదయులను సభకు పరిచయం చేశారు. అనంతరం చక్కని గంభీరమైన స్వరంతో ఆసారామ్ మహాశయులు హిందీలో తమ భాషణ కొనసాగించారు. అందులోని ముఖ్యమైన అంశాలివి:

ప్రియమైన విద్యార్థులారా! బాబా సన్నిధిలో ఉన్న మీరు ఎంత అదృష్టవంతులు! సుదూరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బాబాను ఒక్క క్షణం చూస్తే చాలునని పరితపించిపోతుంటారు. అటువంటిది మీరు బాబా సాన్నిహిత్యంలో మీ సమయమంతా గడుపుతున్నారు! ఎంత అదృష్టవంతులు మీరు!

శ్రీ కృష్ణుడు మధురానగరం వెళ్ళాడు. అక్కడ కుబ్జను చూశాడు. ఆమె కంస మహారాజుకు సుగంధాలు పట్టుకువెళుతోంది. కృష్ణుడు

## సంకీర్తన

ఆమెను 'ఓ సుందరీ!' అని పిలిచాడు. కృష్ణుడు ఎవరిని పిలుస్తున్నాడో అని ఆమె అనుకున్నది శ్రీ కృష్ణుడు పిలుస్తున్నది తననే అని గ్రహించి ఆమె ఆశ్చర్యపోయింది. భగ వంతునికి అంతా ఆనందమే, అంతా అందమే. భగవంతుడు అంతస్సౌందర్యం చూస్తాడు కాని, బాహ్య సౌందర్య కాదు. కృష్ణుడు ఆమెను ఆశీర్వదింవ దలచాడు. భగవంతుడు ఆశీస్సులు ఇవ్వటానికి భక్తుల దగ్గర నుంచి ఏదైనా తీసు కుంటాడు. ఏదో ఒకటి తీసుకొని ఆయన ఆశీస్సులు ఇస్తాడు. భక్తుని దగ్గర ఏదీ లేకపోతే కనీసం నమస్కారమైనస్వీకరిస్తాడు. కృష్ణుడు కుబ్జను ఆ సుగంధాలు తనకు ఇమ్మని అడిగాడు. తరువాత ఆమె పాదంపై తన పాదంపెట్టి, ఆమె చుబుకం కింద చెయ్యిపెట్టి పైకి ఎత్తాడు. ఆమె కురూపం పోయి సౌందర్యవతిగా మారిపోయింది.

..సశేషం



బాబ్జి

# చిన్నారి ఓనీలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఫాల్గుణ



అరకులోయ : విశాఖ మన్యంలో వివాహ వేడుకల్లో తోపాటు,గిరిజనుల మంచిచెడు లాంటి వివిధ కార్యక్రమాల్లో ఎప్పుడూ,ఎల్లప్పుడూ ముందుకు వచ్చి ముందుగా ఆదుకుని సహాయ పడేది ఎవరంటే మనసున్న మా రాజు అరుకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ బుధవారం అరకులోయ మండలం, మాడగడ పంచాయితీ ఎం.ఎ టీసీ అభ్యర్థిని,కిల్లో టీటో, బేసుల కుమార్తె ఓనీల రజస్వల ఫంక్షన్ కార్యక్రమానికి పాల్గొని చిరంజీవి సౌభాగ్యవతి ఓనీ లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరకులోయ జెడ్పిటిసి అభ్యర్థిని శెట్టి. రోషిణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మజ్జి.గురు, అరకు పార్లమెంట్ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు కమిడి అశోక్, ఉపాధ్యక్షులు దురియా. ఆనంద్ కుమార్, నాయకులు శెట్టి. రామరావు,స్థానిక పంచాయతీ నాయకులు ఎం.బాలరాజు, గెన్ను, మోహన్, నందీశ్వరరావు, పాస్టర్లు రాజేష్,రాజు,మరియు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా గోదాదేవి కళ్యాణం

విశాఖపట్నం : అక్కయ్యపాలెం శ్రీనివాస్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ హరికి ప్రీతికరమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా శ్రీ గోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆలయ అర్చకులు శ్రీమాన్, కూర్మనాథ ఆచార్య స్వామివారు పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో గోదా దేవి కళ్యాణం నిర్వహించగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యమ్ వి రాజశేఖర్ పాల్గొని గోవింద నామస్మరణ వైభవాన్ని విచ్చేసిన భక్తులకు తెలిపారు . శ్రీమాన్ చామర్తి శ్రీ సీతారామాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేక జీవో కాపీలను

# భోగి మంటల్లో కాల్చి వేసిన టీడీపీ నాయకులు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రెవేశపెట్టిన రైతు వ్యతిరేక జీవో లను భోగిమంటల్లో కాల్చివేయండి అని ఇచ్చిన పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి ఆదేశాల మేరకు అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయ కులు బుధవారం స్థానిక రావిచెట్టు సెంటర్ వద్ద గల భోగిమంటల్లో రైతు వ్యతిరేక జీవో కాపీలను కాల్చివేశారు.

ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం రైతు కు ఇచ్చే ఉచిత విద్యుత్ పథకానికి మీటర్లు వేయడం దారుణమని,రైతు ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని నినాదాలు, ఆరోణలు చేశారు.

ఈ కార్యక్రమంలో...

తెలుగుదేశం పార్టీ నాయ కులు మెరపల. నర్సయ్య, రాజాల. చిట్టిబాబు, సరమర్ల. మధుబాబు, రాయి. శ్రీనివాసరావు, బండారు. సురేష్, ఇనకోటి. వీరబాబు, అమలాపురం. సత్తిబాబు, బత్తుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై రిక్షా పంపిణీ

దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు మామిడి రమ్య(14) ట్రై రిక్షాను అందించారు. మండల ఆదర్శ వినియోగదారుల సేవా సంఘం అధ్యక్షులు బి. త్రినాదరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ జె. రమేష్ బాబు పాల్గొని ఆమెకు ట్రై రిక్షాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రినాద్ రాజు మాట్లాడుతూ విశాఖ బిల్డర్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఈ ట్రై రిక్షా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొటాన రాంబాబు నాగయ్యపేట యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



**IN THE HONORABLE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S 828/2016**

**Between:**

**Potta Lakshmi W/o P.Satyanarayana, Christen, Aged about: 47 years, Residing at Gollapalem, Women college Back side, Visakhapatnam.**

**... PLAINTIFF**

**And:**

**1. Patchipulusu Appla Raju (died)**

**2. Patchipulusu Savitramma w/o late P. Appala Raju, Hindu, aged about: 67 years. R/o Door number : 2-11, Venkataramana Peta Village, S.Kota Mandal, Vizianagaram dist — Defendant -2**

**3. Patchipulusu Appa Rao, S/o late P Appala Raju, Hindu, aged about: 37 years. R/o Door number : 2-11, Venkataramana Peta Village, S.Kota Mandal, Vizianagaram dist — Defendant-3**

**4. Patchipulusu Santhi, D/o late P.Appala Raju, Hindu, aged about: 37 years. R/o Door number : 2-11, Venkataramana Peta Village, S.Kota Mandal, Vizianagaram dist — Defendant-4**

**SUIT SUMMON**

Where as the above named plaintiff instituted a sui against you for the suit claim you are hereby summoned to appear in the court in person or by a pleader duly i nstructed and able to answer all material question relating, on the day of **19th January 2021 at 10-30 A.M.** in the forenoon to answer the claim and at the day fixed for your appearance is appointed for the final disposal of the suit against you must be prepared to produce on that day all the witness upon whose evidence and all the documents upon which you intend to really in support your evidence.

Take notice that in default of your appearance on that day and hour before mentioned the
suit will be heard and determined in your absence ex party as per law.

Visakhapatnam
11-01-2021

**P.R.VARMA**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No:9581216957**

# భోగ భాగ్యాల పండుగ భోగి



పెందుర్తి : భోగభాగ్యాల పండుగ భోగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఈ సంవత్సరం అంతా గడపాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పెధకంశెట్టి ఘన వెంకట రెడ్డి నాయుడ(గణబాబు)అన్నారు నాయుడు తోట లో గల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు బొమ్మిడి వెంకటరమణ ఉన్నారు.

# జీవీఎంసీ మూడో వార్డు లో ఘనంగా జరిగిన

# ఇళ్ల పట్టాల ముగింపు సభ



భీమునిపట్నం : జీవీఎంసీ 3వ వార్డులో క్రిష్ణ కాలనీ సచివాలయం వద్ద ఇళ్ల పట్టాల పంపిణీ ముగింపు సభ నిర్వహించారు. స్థానిక నాయకులు రామసూరప్పడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేసారు. మూడో వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ని మైలపల్లి భారతి షణ్ముఖరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదని ముఖ్యమంత్రి వై స్ జగన్ మోహన్ రెడ్డి దృఢ సంకల్పంతో పేదలందరికీ ఇల్లు అనే సంక్షేమ పథకం ద్వారా 30 లక్షల 75 వేల మందికి అందించడం ఒక శుభ పరిణామమని తెలియజేశారు. ఆడవాళ్ళ ను రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆడవాళ్ళ పేరు మీద ఈ పట్టాలను అందిస్తున్నారని, కులం మతం పార్టీ అనేవి చూడకుండా, ఇళ్ల పట్టా కు అర్హుడు అయితే చాలు తనకు ఓటు వేయని వారికి కూడా ఇళ్ల పట్టాలను అందించే గొప్ప మనసున్న మహనీయుడు, వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు మైలపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ, ఇంటికి పునాదులు వేసేటప్పుడు ఆ చోట ఒక మొక్క నాటాలని, అది పెరిగి పెద్దయి, ఎంతోమందికి నీడను ఇస్తుందని, ఈ భీమిలి ప్రాంతము రాబోయే కాలంలో రాజధాని నగరంగా వెలుగొందుతోంది అని ఎవరు భూముల్ని అమ్ముకోవద్దు అని ప్రజలకు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ కొంగ్రు రామ సూరప్పడు, ప్రచార కమిటీ అధ్యక్షులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కొండబాబు, ప్రకాష్, బషీర్, సూరిబాబు, రాజేశ్వరి, డొప్పు శ్రీను, కనకరాజు, సచివాలయ సిబ్బంది, అర్పి లు వెంకటలక్ష్మి, మధు లీల, వాలంటీర్లు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి : సీపీఎం

మధురవాడ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాల నమూనాలను సిపిఎం మధురవాడ జోన్ కమిటీ భోగిమంటల్లో వేసీ నిరసన తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం చేసిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, 4 కార్మిక కోడ్ లు రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను వెంటనే ఆపాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో చేసిన ఆస్తి పన్ను పెంపు, మురికి నీరు చెత్త పై పన్నులు వేయడం, త్రాగు నీటి పన్నులు పెంచడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.



మధురవాడలోని అనేక ప్రాంతాల్లో సిపిఎం నాయకులు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధురవాడ జోన్ కార్యదర్శి డి. అప్పల రాజు, పి రాజ్ కుమార్,ఎం ఆర్.డి రాజు, పి.రాము, ఎస్ పైడితల్లి, అంపోలు భాస్కర్ టీఏ, జీ సత్యం, ఆదిలక్ష్మి, బి. రామారావు, ఢీ కొండమ్మ ఏ.గురుమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల స్ఫూర్తితో తెలుగువారందరూ చీకట్లను పారద్రోలి

## మంచి మార్పుతో కొత్తకు స్వాగతం పలకాలి



విశాఖపట్నం : భోగి మంటల స్ఫూర్తితో తెలుగువారందరూ చీకట్లను పారద్రోలి,మంచి మార్పుతో కొత్తకు స్వాగతం పలకాలని విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తెలుగుదేశం అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి పర్వ దినాలను పురస్కరించుకొని బుధవారం జీవీఎంసీ 33 వార్డ్ తెలుగుదేశం కార్యాలయంలో పేదలకు చీరలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లా డుతూ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిభంబింస్తాయన్నారు.తల్లి పేరుమీద ప్రారంభించిన ట్రస్ట్ఆధ్వర్యంలో కులమతాలు చూడకుండా వార్డు పరిధిలోని పేదలందరికీ సహాయం చేస్తున్నామన్నారు. తెలుగు దేశం హయాంలో అన్నిమతాల పేదవారికి చంద్రన్న క్రిస్మస్ కానుక,చంద్రన్న తోఫా,సంక్రాంతి కానుకల పేరుతో నిత్యావసరాలు అందేవన్నారు. వార్డ్ తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థిని విల్లూరి తిరుమల దేవి మాట్లాడుతూ ప్రజలందరూ కుటుంబ సభ్యుల నడుమ ఆనందోత్సాహాలతో భోగి,సంక్రాంతి, కనుమ పండుగలను జరుపు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో.దాదాపు వందమంది మహిళలు కోవిద్ నిభందలనుసరించి పాల్గొని విల్లూరి చిన్నతల్లి ట్రస్ట్ సభ్యులు అందించిన చీరలు అందుకొని చక్రవర్తి,తిరుమల దేవి దంపతులకు కృత్ఙతలు తెలిపారు.

## జిఒ నెం 196, 197,198లను

# భోగి మంటల్లో దగ్ధం చేసిన సీపీఐ శ్రేణులు

మధురవాడ : ఆస్థి విలువ ఆధారంగా ఇంటిపన్నులు పెంపును రద్దుచేయ్యాలని మధురవాడ నగరంపాలెం లో ఈ మూడు జి ఒ లను భోగి మంటలలో వేసి సిపిఐ శ్రేణులు దగ్ధం చేసారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నఈ కొత్త విధానం ప్రకారం గృహాలకి మొత్తం ఆస్థి విలువపై 0.1 శాతం నుండి 0.5 శాతం వరకు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ఇతర నివాసేతర నిర్మాణాలపై 0.2 శాతం నుండి 2 శాతం వరకు ఏడాదికి పన్ను విధిస్తారని అదేవిధంగా ఖాళీస్థలాలపై మున్సిపాలిటీలలో 0.2 శాతం, మున్సిపల్ కార్పోరేషన్లలో 0.5 శాతం వరకు పన్ను విధిస్తారని, నీటి పన్ను, మురుగునీటి చార్జీలు పెంచడం ప్రజలపై భారం మోపడమేనని వీటిని తక్షణమే రద్దు చెయ్యాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# పాడి రైతుకు ప్రమాద బీమా చెక్కు పంపిణీ



ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం గ్రామానికి చెందిన కె.పార్వతి బైక్ ప్రమాదంలో మృతి చెందటంతో హెరిటేజ్ డెయిరీ నుండి ఆర్థిక సాయం కింద రూ.2లక్షల చెక్కును బుధవారం హెరిటేజ్ డెయిరీ రీజనల్ హెడ్ పి.నాగ అప్పారావు, హెరిటేజ్ ట్రస్ట్ హెడ్ ఎ.శ్రీనివాస్‌లు కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలుపోసే రైతులకు ప్రమాద బమా రూ.2లక్షలు, సాధారణ బీమా కింద రూ.50వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. రైతుకు రాయితీపై పశువుల దాణా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ వడ్డీలకు బ్యాంక్ రుణాలను అందిస్తున్నామన్నారు. పాడికి మంచి గిట్టుబాటు ధర కూడా కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఏరియా మేనేజర్ ఎస్.మోహన్‌రావు, స్థానిక మేనేజర్ ఇటంశెట్టి నానిబాబులు మాట్లాడుతూ మాకవరపాలెం ప్లాంట్ పరిధిలో ఉన్న హెరిటేజ్ పాడి రైతులకు సుమారు 28లక్షల బోనస్‌లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల సేకరణ ప్రతినిధి కె.శ్రీనివాస్, నాగరత్నం, పాడి రైతులు పాల్గొన్నారు.

# సింహాద్రినాథునికి స్టీల్ సామగ్రి వితరణ

## - పలు ప్రాంతాల్లో కుంకుమ స్టాండ్లు ఏర్పాటు
## - కొత్త పంట సమర్పయామి



సింహాచలం : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కి బోగి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పలువురు భక్తులు నూతన పంటను.. ఇతర సామాగ్రి ని సమర్పించారు. జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్య దర్శి.. వైజాగ్ జర్నలిస్ట్ ల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు స్వామి కి కొత్త బెల్లం సమర్పించారు..ఇక శ్రీను బాబు దంపతులు ఆధ్వర్యంలో, నగరంలోని అక్కయ్య పాలెం ప్రాంతానికి చెందిన టి శ్రీనివాస్ శారదా దంపతులు స్టీల్ సామాగ్రిని తమ వంతు విరాళంగా అందజేశారు,,,ఆలయం లోని పలు ప్రాంతాల్లో తాము అందచేసిన కుంకుమ స్టాండ్ లు ఏర్పాటు చేయాలని దాతలు ఆలయ ఏఈవో కేకే రాఘవ కుమార్ ను కోరారు.. అందుకు తగ్గట్లుగానే స్టీల్ కుంకుమ స్టాండ్ లును తమ వంతు విరాళంగా అందజేశారు..త్వరలో ఆలయం కి అవసరమైన మరికొంత సామాగ్రి ని సమకూ రుస్తున్నట్లు శ్రీనుబాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి గోపాల కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్లను పంపిణీ చేసిన ఎంపీ మాధవి



క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీ మాధవి దంపతులు

కొయ్యూరు : కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయతీకి చెందిన క్రీడాకారులకు అరకు ఎంపి గొడ్డేటి మాధవి స్వగ్రామం అయిన శరభన్నపాలెంలో బుధవారం ఎంపి చేతుల మీదుగా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాధవి మాట్లాడుతూ గతంలో తాను ఓ మాజీ క్రీడాకారిణి అన్నారు. క్రీడల పట్ల, క్రీడాకారుల పట్ల తనకు ఎంతో గౌరవం ఉందన్నారు. నేటి యువత ఆన్‌లైన్ గేమ్స్‌కు ఎక్కువగా బానిసై బహిరంగ ఆటలకు దూరంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ బహిరంగ క్రీడలతోనే యువత, విద్యార్థులు ఉత్సాహంగా చురుకుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి భర్త, నేను సైతం ఛారిటబుల్ ఫౌండేషన్ ఫౌండర్ శివ ప్రసాద్, ఎంపి సోదరుడు గొడ్డేటి మహేష్, వైసిపిసీనియర్ నాయకులు ఉల్లి సూరిబాబు, ఉల్లి రామ్మూర్తి, దుసరి బాబులు, డౌనూరు ఎంపీటీసీ అభ్యర్థి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత : ఎమ్మెల్యే ఫాల్గుణ



అరకులోయ : విశాఖ ఏజెన్సీ అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండల కేంద్రంలో స్థానిక అరుకు శాసన సభ్యులు చెట్టి.ఫాల్గుణ,మరియు పాలకొండ శాసన సభ్యులు వి.కళావతి చేతుల మీదుగా 10 మంది గ్రామ వాలంటీర్లులకు నియామక పత్రాలను అందజేశారు.

ఇందులో ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ వాలంటీర్లందరు అంకిత సేవాభావంతో,నవ్వుతూ,విష్ చేస్తూ గ్రామ ప్రజలకు సేవాలందించాలన్నారు.

కుల, మత,పార్టీ,వర్గ విభేదాలు లేకుండా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురునాథ్, రాష్ట్ర ఎస్టీ.సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర్ స్వామి,మండల వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి.ఆనంద్, వైసిపి జెడ్పీటీసీ అభ్యర్థి రేగబోయిన.స్వామి,అరకు మండల వైసిపి ప్రధాన కార్యదర్శి హస్తిన కుమార్,వైసిపి మండల కార్యదర్శిలు తవిటినాయుడు, వీరన్న ఎంపిటిసి అభ్యర్థులు భీమల, సత్యవతి, సీనియర్ నాయకులు సుబ్బారావు,మధుసూదన్, చిన్నయ్య, దొన్ను, రామారావు, గురుమూర్తి, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూ విఘ్నేశ్వరుడు ఆలయంలో

## పేదలకు 500 దుప్పట్లు, 200 తువ్వాళ్ళు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ

చోడవరం: - పట్టణంలోని మరో కానీ భాగంగా విరాజిల్లుతున్న స్వయంభు విగ్నేశ్వర స్వామి ఆలయంలో పేదలకు 500 దుప్పట్లు, 200 తువాలు, పులిహోర ప్యాకెట్లను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదగా బుధవారం పంపిణీ చేశారు. భోగి పండుగ రోజున స్వయంభు విగ్నేశ్వర స్వామి వారి తీర్థ మహోత్సవం సందర్భంగా ఉప్పల సతీష్, సబ్బవరపు మల్లు నాయుడు, కందర్ప స్వామి, దొడ్డి వరాహ శ్రీనివాసరావు, పసుమర్తి బంగారు శెట్టి, పెంటకోట అప్పలనాయుడు, రొంగలి సోము నాయుడు, బి శ్రీను, శ్రీరామ్ మూర్తి రాజు ఆర్థిక సహకారంతో వస్త్రాలు, పులిహోర ప్రసాదం పంపిణి చేపట్టారు. అంతకుముందు స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి రావు ఆధ్వర్యంలో గరికపోచల తో అలంకరించి, పంచామృత అభిషేకాలు , విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు పప్పల జయదేవ్, చోడవరం సీఐ ఇలియాస్ మహమ్మద్, వడ్డాది నరసింహం పంతులు, బొడ్డు శ్రీరామ్మూర్తి, ఓరుగంటి నెహ్రూ, ఉప్పల బాబు, దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ వి వి సత్యనారాయణ, నున్న నాగేశ్వరరావు, మండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



స్వయంభు విగ్నేశ్వర స్వామి కి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు



పేదలకు వస్త్ర దానం చేపడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

## గ్రామ-వార్డు సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి.జానిపాషా




విశాఖపట్నం : శ్రీకాకుళం టౌన్ ఏ.పి.యన్.జి.ఒ హోమ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి.జాని పాషా సమక్షంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా షబ్బీర్ కుమార్,ఉపాధ్యక్షులుగా యస్.హాళిని,యల్.గిరి రాజు ప్రధాన కార్యదర్శిగా కె.ఎం.ఎం.నారాయణ రావు,సహాయ కార్యదర్సులుగా సి.హెచ్.జగదీష్,దిల్లేశ్వర రావు ఏ.షణ్ముఖ రావు,కార్యనిర్వాహక సభ్యులుగా బి.శశికాంత్,సి.హెచ్.నాయుడు లను,ఆర్.కళ్యాణి లు నియమితులు అయ్యారు.ఈ సందర్భంగా జాని పాషా మాట్లాడుతూ ఈ సంఘం సీనియర్ న్యాయవాది డా.పూనూరు.గౌతమ్ రెడ్డి ముఖ్య సలహాదారులుగా యన్.చంద్ర శేఖర్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా ముందుకు వెళుతుందని,రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయాలకు అనుగుణంగా అవినీతి రహిత వ్యవస్థ గా ఏర్పడిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవ చేయడం అదృష్టంఅని,ఎల్లప్పుడూ ఇదే స్పూర్తితో ఉద్యోగులు అందరూ పనిచేయాలని,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఫెడరేషన్ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.యన్.జి.ఒ రాష్ట్ర సహ అధ్యక్షులు చౌదరి.పురుషోత్తం నాయుడు జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ తాము నవ సమాజంలో సచివాలయ వ్యవస్థ తిరుగులేని వ్యవస్థగా చరిత్రలో నిలిచిపోతుందని, ఎల్లప్పుడూ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉత్తరాంధ్ర నాయకులు పి.జె.గణేష్ కుమార్,పి.వి.కిరణ్ కుమార్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వ్యవసాయ చట్టాల జిఓను రద్దు చేయాలి



చట్టాల కాపీలను భోగి మంటల్లో వేస్తున్న దృశ్యం

నాతవరం : నాతవరం మండలం నాతవరం, వైబి. పట్నం, ఊటమల్ల, కొయ్యూరు మండలం ఆర్.కొత్తూరు గ్రామాల్లో ఢిల్లి రైతాంగ ఉద్యమానికి మద్దతుగా మూడు వ్యవసాయ చట్టాల కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కమిటిలలో కాలయాపన మాని, వ్యవసాయ చట్టాల రద్దు చేయలని, రైతాంగ ఉద్యమాన్ని నీరుకార్చేం దకు కేంద్ర ప్రభుత్వం బిజెపి కుట్ర పన్నుతుందన్నారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పి.నానాజీ, పి.చిన్నారావు, నాగమణి, ఆర్.గోవింద్, జి.రాజుబాబు, జి.నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై దృష్టి సారించాలి



గొలుగొండ : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ టిడిపి నేత కొల్లు సత్తిబాబు అన్నారు. భోగి పండుగ సందర్భంగా బుధవారం గొలుగొండ మండలం రావణాపల్లి గ్రామంలో సత్తిబాబు ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ క్రికెట్ కిట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గుండె జబ్బులను నివారించే వ్యాయామాలు



మీకు గుండెజబ్బులు వస్తాయేమోనన్న భయం ఉందా? వాటిని రాకుండా చేయాలన్నది మీ సంకల్పమా? కనీసం వీలైనంత ఆలస్యం చేయాలన్నది మీ ఉద్దేశమా? అయితే ఈ కింద పేర్కొన్న వ్యాయామాల్లో ఏదో ఒకటి చేయండి. అవన్నీ గుండెజబ్బుల (కార్డియో వాస్క్యులార్ డిసీజెస్) ను ఎదుర్కోగల సామర్థ్యం ఉన్నవే. ఈతను మినహాయిస్తే వాటిలో చాలావరకు ఇంట్లోనే చేయవచ్చు. ఎవరి సహాయం లేకుండానే చేసుకోవచ్చు. అవి గుండెజబ్బులను నివారించడమే కాదు. కండరాలను దృఎఢతరం చేస్తాయి. అదనపు క్యాలరీలను నశింపజేస్తాయి. వీటిని వారంలో కనీసం నాలుగు నుంచి ఐదు రోజుల వరకు రోజూ 75 నిమిషాల పాటు చేయండి. గుండెజబ్బుల నివారణ చాలావరకు ష్యూర్. ఆరోగ్యం గ్యారంటీ.

**ఈత**

ఈత విశిష్టత ఏమిటంటే... అది విశ్రాంతినిస్తూ కూడా వ్యాయామాన్నిస్తుంది. రన్నింగ్‌లో అలిసేంతగా ఈతలోనూ అలసిపోవచ్చు. కానీ రన్నింగ్‌లో ఒంటిపై (ముఖ్యంగా కాళ్లపై) పడ్డ భారం ఈతలో పడదు. అయినప్పటికీ రన్నింగ్‌లో ఉన్నంత ప్రయోజనం ఈతతోనూ ఉంటుంది.

కానీ మళ్లీ చురుగ్గా వ్యాయామం మొదలుపెట్టగానే గుండె నుంచి శరీరంలోని అన్ని అవయవాలకూ మిగతా వ్యాయామాలు చేస్తే ఎంత రక్తం వెళ్తుందో... ఈతలోనూ అంతే వెళ్తుంది. దీనికి కారణం ఒక్కటే. మన శరీరాన్ని నీళ్లలో ప్రవేశపెట్టగానే మనపై పనిచేసే భూమ్యాకర్షణశక్తి తగ్గుతుంది. అందుకే మామూలుగా ఉన్నప్పుడు గుండెకు విశ్రాంతి. మళ్లీ చురుగ్గా ఈదడం మొదలుపెట్టగానే కండరాలపై భారం పడకుండానే ఎంతో శక్తిని వెచ్చించాల్సి వస్తుంది.

**వేగంగా మెట్లెక్కడం**

ఇది ఏ ఉపకరణాలూ లేకుండా ఇంట్లోనే చేయదగ్గ మరో వ్యాయామం. మన దగ్గర స్కిప్పింగ్ చేయడానికి తాడు వంటి ప్రాథమిక వనరులు లేవనుకోండి. ఇక చేయాల్సిందల్లా వేగంగా ఇంట్లోని మెట్లు ఎక్కుతూ, దిగుతూ ఉండటమే. దాంతోనూ చాలావరకు శరీరానికి వ్యాయామం సమకూరుతుంది.

**ట్రెడ్‌మిల్**

ట్రెడ్‌మిల్‌ను ఇంటి దగ్గర కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. దీనిపై నడవడం లేదా నెమ్మదిగా పరుగెత్తడం చేయవచ్చు. జిమ్‌కు వెళ్లి కొత్తగా వ్యాయామం చేయడానికి బిడియపడేవారు దీన్ని ఇంట్లోనే సమకూర్చుకుంటే ఎప్పటికీ వ్యాయామం చేసుకోవచ్చు.

**స్కిప్పింగ్**

మీ స్కిప్పింగ్ రోప్ పొడవు సరిగా ఉందా లేదా చూడటానికి ఒక చిన్న సూచన. తాడును మీ అరికాలి కింద అదిమి పెట్టి ఉంచండి. తాడు చివరలను ఇరువైపులా రెండు చేతులతో పట్టుకోండి. తాడు పొడవు రెండు వైపులా సమానంగా ఉండేలా చూస్తూ... అది ఇరువైపులా మీ భుజాలకు కాస్త కింద, దాదాపు బాహుమూలాల వద్ద ఉందేమో చూడండి.

అలాగైతే ఆ తాడు మీరు ఆడేందుకు (స్కిప్పింగ్ చేసేందుకు) సరైన పొడవు ఉన్నట్లు అర్థం. తొలుత 30 సెకన్లు, ఆ తర్వాత ఒక నిమిషం... అలా రోజూ ఐదు సెట్స్ చేయడం కొనసాగిస్తూ పొండి.

**మిగతా అంశాలు**

గుండెజబ్బులను నిరోధించేందుకు వ్యాయామం అన్నది కేవలం ఒక అంశం మాత్రమే. దాంతోనే అంతా సంపూర్ణం కాదు. ఇక గుండెజబ్బులను అసలు రాకుండా ఉంచుకోవాలంటే అవసరమె%న మిగతా అంశాలు : రక్తపోటును పూర్తిగా అదుపులో ఉంచుకోవాలి. ఎప్పుడూ పొగతాగకూడదు. ఆ అలవాటు ఉంటే తక్షణం మానేయాలి. డయాబెటిస్‌ను దరిచేరనివ్వకూడదు.

# అరటి పళ్లు అంతమవుతాయా?



లాటిన్ అమెరికా: ప్రపంచ వ్యాప్తంగా అరటి సంక్షోభం తలెత్తనుందా అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. అరటి పళ్లకు ఉరికొయ్యగా మారిన 'ఫుసారియమ్ ఆక్సిస్పోరమ్' అనే ఒకరకమైన ఫంగస్ వల్ల వ్యాపించే 'పనామా వ్యాధి' విజృంభిస్తోంది. ఇతర దేశాలకు దీని బెడద ఎంత ఉందోగానీ.. ఉత్తర అమెరికాకు అతిపెద్ద అరటి పళ్ల ఎగుమతిదారైన లాటిన్ అమెరికాకు మాత్రం కొంత ఇబ్బందికరంగా మారింది. ఎందుకంటే లాటిన్ అమెరికాకు వచ్చే ఆదాయంలో ఈ వ్యాధి సోకుతున్న కెవండిష్ రకం అరటి పళ్ల నుంచే అధికంగా వస్తోంది. ఆ వ్యాధి ఎక్కడ తమ వద్దకు కూడా అడుగుపెడుతుందో అని గత వారంలో జరిగిన అంతర్జాతీయ అరటి పళ్ల సదస్సుకు కూడా చివరి నిమిషంలో మాత్రమే లాటిన్ అమెరికా ప్రతినిధులు హాజరయ్యారు. ఎందుకంటే ఈ సదస్సుకు వచ్చిన వారిలో పలు దేశాలకు చెందిన వారు ఉండటం.. ఆయా దేశాల్లో అరటి పళ్లకు ఈ పనామా వ్యాధి వచ్చి ఉండటం కారణం. అది కాకుండా ఆ వ్యాధి సోకిన దేశాల నుంచి వచ్చిన ప్రతినిధుల బూట్లకు అంటుకొని ఎక్కడ ఆ ఫంగస్ తమ ప్రాంతంలోకి వస్తుందోనన్న భయంతోనే చివరి సమయంలో హాజరయ్యారు. ఇప్పటికే ఆసియా నుంచి ఆస్ట్రేలియా, ఆఫ్రికా, మధ్యాసియా ప్రాంతాల్లోని అరటి పళ్లకు ఈ పనామా దెబ్బ తగిలింది.

అంతేకాకుండా అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థ కూడా అరటిని సంరక్షించుకునే విషయంలో ముందు జాగ్రత్తగా ఉండకుంటే పెను ప్రమాదం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

అంతకు ముందున్న రకం అరటిని 1960లో వచ్చిన ఒక కొత్త డిసీజ్ తుడిచి పెట్టేయడంతో కొత్తగా కెవండిష్ రకం అరటిని తీసుకొచ్చారు. దీనికి కూడా తెగులు సోకుతుండటంతో మరోసారి ఇంకో కొత్త రకం అరటి రకాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే ఆసియా ప్రాంతాల్లో ఉన్న కెవండిష్ అరటి స్థానంలో ఏ రకం అరటిని తెస్తే మంచిదని అధికారులు, శాస్త్రవేత్తలను రైతులు ప్రశ్నిస్తున్నారు.

# చేతి వేళ్ల జాయింట్లకు సులభ వ్యాయామాలు!

కొంతమంది పని చేస్తున్నా, మాట్లాడుతున్నా, పనిలేక కూర్చున్నా తమ వేళ్ళ జాయింట్లను నొక్కి శబ్దం చేస్తూంటారు. అటువంటి వారికి, ఎముకలు విరవటం టైమ్ పాస్ లేదా వేలి నొప్పిని తగ్గించుకోడానికి ఫిట్ నెస్ కలిగి వుండటానికి వ్యాయామమైనా అయ్యుండాలి. ఉద్యోగస్తులు కూడా టైప్ చేసేవారు రోజంతా టైప్ కొడితే వేళ్ళు తేలికగా నొప్పులు పెట్టేస్తాయి. వీరికి పని ఎక్కువ కారణంగా వేళ్ళ నొప్పి వచ్చే అవకాశం వుంది. అయితే, కణుపులు విరవటం ప్రత్యేకించి వేలి కణుపులు విరవటం హాని కలిగిస్తుంది అంటారు రీసెర్చర్లు. కనుక మీకు ఎపుడు వేలి నొప్పులు వచ్చినా తగ్గటానికి కింది వ్యాయామాలు పరిశీలించండి.

***సాగతీయటం*** - వేళ్ళ నొప్పులు తగ్గించటానికి ఇది ఒక మంచి వ్యాయామం. పిడికిలి తెరచి వేళ్ళను సాగతీయండి. పిడికిలి మూయండి మరల తెరుస్తూ వేళ్ళను సాగతీయండి. వేళ్ళను వెనుకకు, ముందుకు కూడా వంచవచ్చు. వేళ్ళ కొనలను బయటకు చాచుతూ మరల ముడుస్తూ వుండాలి.

***మణికట్టు చుట్టు తిప్పండి*** - వేళ్ళ కణుపుల నొప్పి, మణికట్టు నొప్పి రెండూ కలిసే వస్తాయి. అటువంటి నొప్పులు తగ్గటానికి, మీ మణికట్టు చుట్టూ తిప్పండి. చేతుల మణికట్టు లేదా రిస్ట్ భాగాన్ని క్లాక్ వైజ్, యాంటీ క్లాక్ వైజ్ దిశలలో తిప్పండి. ఈ వ్యాయామాలు ఎక్కడైనా, ఎపుడైనా ఎంత సమయమైనా చేసుకోవచ్చు.

***వేళ్లతో నాట్యం*** - చిన్నపుడు మీ స్నేహితులను భయపెట్టేందుకు వేళ్ళను నాట్యం చేయించి వుంటారు. ఇపుడు అటువంటి పని చేస్తే మీ ఫింగర్ జాయింట్ పెయిన్ తేలికగా తగ్గిపోతుంది. రోజంతా టైప్ చేసి నొప్పి పొందటం సహజమే. కనుక మీ వేళ్ళతో కొంతసేపు ఆడండి. వివిధ రకాలుగా వేళ్ళను తిప్పండి. పైన చెప్పిన రీతిలో సాగతీయండి.

***వేళ్ళను కలపండి*** - కొన్ని సార్లు వేళ్ళకు ఒత్తిడి కలిగినపుడు కూడా మీకు హాయి కలుగుతుంది. ఎందుకంటే కండరాలు ముడిచినా, సాగినా అది ఒక వ్యాయామంగా హాయినిస్తుంది. మీ రెండు అరచేతులు కలపండి వేళ్ళను ఒకదానిలో ఒకటి పెట్టి గట్టిగా ఒత్తండి. ఈ రకంగా ఒక 10 సెకండ్ల పాటు వుంచి రిలాక్స్ చేయండి. ఈ వ్యాయామం 4 లేదా 5 సార్లు చేయాలి.

ఈ సులభ వ్యాయామాలేకాక, ఇంటిలో మీ వేళ్ళను గోరువెచ్చటి నీటిలో కొద్దిసేపు వుంచటం వంటివి కూడా మీ వేళ్ళ కణుపుల నొప్పులు తగ్గిస్తాయి.




# ఈ అవగాహన అత్యవసరమే..!



మీరు మిత్రుడితో కలిసి మాట్లాడుకుంటూ రోడ్డుమీద నడుస్తున్నారు. అకస్మాత్తుగా అతడు స్పృహ తప్పాడు... ఏం చెయ్యాలి? ఇంట్లో ఒక్కసారిగా తాతయ్య మాటల్లో తడబాటు కనిపించింది... ఎందుకని? ఆ మార్పు ప్రమాదకరమా? రోడ్డు మీద వెళ్తున్నపుడు అకస్మాత్తుగా ఒకరు ఫిట్స్‌తో పడిపోయారు... మనం ఏదైనా సాయం చెయ్యగలమా? ఎప్పుడూ లేనిది కడుపు పై భాగంలో నొప్పి అసిడిటి కావచ్చని అనుకుంటాము... అది నిజంగా అసిడిటినే అయి ఉంటుందా..? లేక మరేదైనా ప్రమాదకరక స్థితి కాదు కదా? ఇలాంటి వన్నీ ఒక్కోసారి అత్యవసర పరిస్థితులకు దారి తియ్యవచ్చు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం.., సమయానికి స్పందించడం... గురించిన వివరాలు

అత్యవసర పరిస్థితి చెప్పి రాదు; అది ఎప్పుడైనా ఎదురు కావచ్చు. ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎవరికైనా ఏర్పడనూ వచ్చు. అలాంటి స్థితిని ఎదుర్కోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. అది మనతో ఉన్న వారు అకస్మాత్తుగా స్పృహ తప్పటం, ఎవరికైనా షాక్ కొట్టడం, ఎవరైనా పై నుంచి కింద పడిపోవడం, ఎప్పుడూ లేని విధంగా కడుపులో నొప్పి రావడం, ఇంట్లో ఎవరికైనా స్ట్రోక్ రావడం, రోడ్డు మీద ఎవరికైనా ఫిట్స్ రావడం ఇలా అత్యవసర స్థితి ఎప్పుడైనా ఏరూపంలోనైనా ఎదురు కావచ్చు. అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు ఎలా స్పందించాలనే విషయాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.

**స్పృహ తప్పితే...**

అనుకోకుండా మన వెంట ఉన్న వారు స్పృహ తప్పి పడిపోతే ముందుగా మనకు చాలా కంగారు కలుగుతుంది. ఏం చెయ్యాలో తోచదు. అయ్యో...అయ్యో... అనడం మినహా వెంటనే కర్తవ్యం బోధపడదు. అయితే స్పృహ తప్పిన వారిని ప్రమాదం నుంచి బయట పడెయ్యాలంటే అన్నింటికంటే ముందుగా మనం అలా కంగారు పడకుండా ఉండడం అవసరం. ఒకవేళ కంగారు పడినా వెంటనే సర్దుకోవాలి. పడిపోయిన వారిని గట్టిగా కుదిపి లేపి చూడాలి. గట్టిగా వారి పేరు పెట్టి పిలవాలి. ఒకవేళ వారు స్పందించగలిగితే అది ఒకింత మేలైన స్థితిగా భావించవచ్చు. ఎలాంటి స్పందన లేకపోయినట్టయితే సాయం కోసం ఎవరినైనా అభ్యర్థించడం మంచిది.

గొంతు కింద చెయ్యి పెట్టి అక్కడ కొట్టుకునే నాడిని పరీక్షించి చూడాలి. ఇక్కడ కొట్టుకునే నాడిని కెరొటెడ్ పల్స్ అంటారు. అక్కడి నాడీ స్పందన కనిపించకపోతే వెంటనే కార్డియోపల్మనరీ రీ సజిటేషన్(సీపీఆర్) అనే ప్రథమ చికిత్స చెయ్యాలి. ఇందులో భాగంగా ఒకచేతి మీద మరో చేతిని ఉంచి బాధితుడి ఛాతి మధ్య భాగంలో బలంగా ఒత్తిడి కలిగించాలి. ఈ ఒత్తిడి ఎంత బలంగా ఉండాలంటే లోపలికి ఛాతిని ఒత్తినపుడు అది దాదాపు రెండు అంగుళాల మేర లోపలికి వెళ్లాలి. అలా 30 సార్లు ఒత్తిడి కలిగించిన తర్వాత బాధితుడి ముక్కు మూసేసి నోటిని నోటితో మూసేసి బలంగా రెండు సార్లు ఊపిరి తిత్తులలోకి గాలి ఊదాలి. ఇలా వంద సార్ల వరకు ఒత్తిడి కలిగించాలి. గాలి ఊదాలి. ఇది 30:2 నిష్పత్తిలో ఉండాలి. అంటే 30 సార్లు ఒత్తిడి కలిగించి 2 సార్లు గాలి ఊదాలి. ఇలా 5 నిమిషాలు చేసి తిరిగి సీపీఆర్ కొనసాగించాలి. నాడి తిరిగి కొట్టుకోవడం మొదలు పెట్టే వరకు ఈ చికిత్స కొనసాగించాలి.

ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫ్యూజర్ ఉపయోగిం చవచ్చు. ఇది ఆ సమయంలో షాక్ అవసరమా కాదా అనేది కూడా నిర్ణయిస్తుంది. దీనిలో మూడు బటన్స్ ఉంటాయి. మొదటిది ప్యాడ్స్‌ను బాధితులకు అమర్చడానికి, రెండోది హృదయస్పందనను విశ్లేషించడానికి, మూడోది షాక్ అవసరమా కాదా నిర్ణయించడానికి ఉపయోగ పడతాయి.

దీనిని ఎవరైనా ఉపయోగించవచ్చు. నిజానికి ఇది అన్ని పబ్లిక్ ప్లేస్‌లలో అందుబాటులో ఉండాలి.

**మూర్ఛ**

మూర్ఛతో బాధపడేవారిని చూసినపుడు చాలా భయం కలుగుతుంది. ఎలా స్పందించాలో కూడా అర్థం కాదు. అందరూ ఒకరకమైన ఆందోళనతో చుట్టూ చేరతారు. కొంత మంది కాస్త ధైర్యం చేసి వారి చేతికి ఏ ఇనుప వస్తువునో, తాళం చేతుల గుత్తినో అందించేందుకు ప్రయత్నం చేస్తారు. అయితే దీనితో పెద్దగా ప్రయోజనం లేదనేది నిపుణుల మాట. ఎవరికైనా మూర్ఛ వచ్చినపుడు కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు పాటించడం వల్ల రోగికి కొంత ఉపశమనం కలిగించిన వారిమవుతాము.

-మూర్ఛ వచ్చిన వారి చుట్టూ గుంపు కట్ట కూడదు.

# మీ లివర్ డేంజర్ జోన్‌లో ఉన్నదని తెలిపే కొన్ని లక్షణాలు...

మన శరీరంలో అత్యంత పెద్ద అవయవం కాలేయం(లివర్). మన శరీరం ఆరోగ్యంగా ఉంచడానికి అనేక విధాలుగా ముఖ్య విధులను నిర్వర్తిస్తుంది. మన శరీరంలో అతిపెద్ద అవయవం లివరే..! లివర్ (కాలేయం) పెద్ద అవయవమే కాదు.. అతి ప్రత్యేకమైన అవయవం కూడా! శరీరంలో ఐదుకి పైగా పనుల్ని నిర్వర్తిస్తోంది. వెయ్యికి పైగా ఎంజైమ్స్‌ని లివర్ తయారు చేస్తుంటుంది. శరీరంలో ఎక్కడైనా గాయం అయినప్పుడు రక్తం కొద్దిసేపు కారి, అక్కడ గడ్డకట్టి, రక్తం కారిపోతోందంటే అందుకు అవసరమైన ఎంజైమ్స్‌ని లివరే ఉత్పత్తి చేస్తుంది. అనారోగ్యాలు కలిగినప్పుడు, వాటినుంచి తట్టుకోవడానికి అవసర మైన యాంటి బాడీస్‌ని కాలేయమే (లివర్) ఉత్పత్తి చేస్తుంది. మద్యపానం ఒక్కటే లివర్ డ్యామేజ్‌కు కారణం కాదు. మేము మద్యం త్రాగము కాబట్టి మాకు లివర్ డ్యామేజ్ సమస్యలు ఏం ఉండవనుకోవడం చాలా పొరపాటు. కొన్ని సార్లు మీరు తీసుకొనే ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల కాలేయం చుట్టూ అధికంగా క్రొవ్వు చేరుతుంది. దీన్ని ఫ్యాటీ లివర్ సిండ్రోమ్ అంటారు. అంతే కాదు దీన్ని లివర్ డ్యామేజ్ గా కూడా వర్గీకరిస్తారు. అంతే కాదు కాలేయ వ్యాధులు వివిధ రకాలుగా ఉన్నాయి.

***లివర్ (కాలేయ) వ్యాధులను***
***ఉత్తమ చికిత్సనందించే 14 హోం రెమెడీస్***

చిన్న వయస్సులోనే లివర్ డ్యామేజ్ అయితే అది ప్రాణానికే ప్రమాదంగా గుర్తించాలి . అందుకు లివర్ డ్యామేజ్ లక్షణాలను వెంటవెంటనే గుర్తించాలి. ఎందు కంటే ఎటువంటి సంకేతాలు లేకుండా లివర్ డ్యామేజ్ అవుతుంటాయి. సడన్‌గా బయట పడుతుంటా యి. కాబట్టి, మనకు తెలియకుండా లివర్ డ్యామేజ్ కు కారణం అయ్యే కొన్ని లక్షణాలు ఈ క్రింది విధంగా గుర్తించండి... ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

***లివర్ ఫైబ్రోసిస్:*** లివర్ డ్యామేజ్ అవ్వడం వల్ల కణజాలాల్లో ఫైబ్రయోస్ స్కార్స్ వల్ల కాళ్లల్లో కొద్దిగా వాపులు కనబడుతాయి.




***కామెర్లు:*** చర్మంలో పసుపుపచ్చ వర్ణంలో మరియు కళ్ళు లేత పసుపు రంగులోకి మారినట్లైతే అది జాండీస్ (కామెర్ల)కు చిహ్నంగా గుర్తించాలి.పాలిపోయిన చర్మం, కళ్ళ పచ్చరంగులో మారడం దెబ్బతిన్న కాలేయానికి లక్షణాలు. పచ్చని చర్మం, తెల్లని కళ్ళు బిలిరుబిన్ (బిల్ పిగ్మెంట్) వలె రక్తంలో పెరుగు తుంది, ఇది శరీరం నుండి మలినాలను తొలగించ లేదు. **లివర్ సిస్ట్:** కాలేయంలో సిస్టులు (గడ్డలు)వంటివి ఏర్పడినప్పుడు నొప్పి మెలిపెడుతుంటుంది. పరిస్థితి తీవ్రమైనప్పుడు లక్షణాలు బయటపడుతాయి. పొత్తికడుపు, ప్రత్యేకంగా పొత్తికడుపు పైన కుడివైపు మూలన లేదా పక్కటేముకకు కింద కుడి భాగంలో నొప్పి ఉంటే అది కాలేయం దెబ్బతిన్న లక్షణాన్ని సూచిస్తుంది.**హెపటైటిస్:** లివర్ సమస్యలు తీవ్రమైనప్పుడు, అలాంటి పరిస్థితిని హెపటైటిస్ గా పిలుస్తారు . ఇలాంటి స్థితిలో వాంతులు, అలసట, జ్వరం, కళ్ళు తిరగడం, మరియు జలుబు వంటి లక్షణాలుతో రోగి బాధపడుతారు.

# పాఠ్యాంశాలుగా ఆయుర్వేద వైద్యం

**మంత్రి ఖాదర్ వెల్లడి**



*బెంగళూరు : ఆయుర్వేదం గురించి చిన్నవయస్సులోనే అవగా హన పెంచేందుకు అను వుగా పాఠ్యాంశాలుగా ఈ వైద్య పద్ధతుల్ని ప్రవేశపెట్ట నున్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి యు.టి.ఖాదర్ వెల్లడిం చారు. ఆయన ఇక్కడ శతాయు ఆయుర్వేద సంస్థ 115వ వార్షికోత్సవం సందర్భంగా కాలేయ చికిత్స, కొవ్వు నియంత్రించే విభాగాల్ని ప్రారంభించారు. ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా ఆయుర్వేదం ద్వారా దీర్ఘకాలిక రుగ్మతల్ని దూరం చేయవచ్చని అన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో 50 పడకల ఆయుర్వేద వైద్యాలయాలను నెలకొల్పుతున్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో ప్రతీ తాలూకా కేంద్రంలో పది పడకల ఆయుర్వేద వైద్యాలయాలను ఆరంభిస్తామని చెప్పారు. శతాయు సంస్థ అధిపతి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ జీవనశైలి, ఆహార అలవాట్లలో మార్పుల కారణంగా 20-40 ఏళ్ల వయస్సు వారికే కాలేయ సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఆయుర్వేద వైద్యంలో మంచి చికిత్స అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజా పనులశాఖ మంత్రి హెచ్.సి.మహదేవప్ప, అనితా, భవ్యగౌడ తదితరులు పాల్గొన్నారు.*

# ఉత్తరాఖండ్ సీఎంతో స్వాత్మానందేంద్ర భేటీ



విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మా నందేంద్ర సరస్వతీ స్వామి బుధవారం ఉత్తరాఖండ్ సీఎం త్రివేంద్ర సింగ్ రావత్ తో భేటీ అయ్యారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సూచన మేరకు సీఎం రావత్ ను డెహ్రాడూన్ లోని ఆయన నివాసంలో బుధవారం కలిసారు. హరిద్వార్ కుంభమేళాలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. దక్షిణ భారతదేశం నుంచి వచ్చే భక్తుల కోసం భోజన వసతి, వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. పీఠం సేవా కార్యక్రమాలకు ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారం ఉ ంటుందని సీఎం రావత్ స్వామీజీకి హామీనిచ్చారు. చార్ ధామ్ క్షేత్రాల్లో నిత్యం వేదపారాయణ చేపట్టాలని సీఎం రావత్ దృష్టికి తీసుకెళ్లారు స్వామి స్వాత్మానందేంద్ర. దక్షిణ భారతదేశంతో పోలిస్తే ఉత్తర భారతంలో వేద విద్యాభ్యాసానికి ప్రాధాన్యత తక్కువగా ఉందని చెప్పారు. ఉత్తర భారతదేశంలో కొన్ని వేద శాఖలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని వివరించారు. చార్ ధామ్ క్షేత్రాల్లో నిత్యం వేద పారాయణ చేయించాలని ప్రభుత్వానికి సూచించారు. రిషికేష్ వద్ద గంగాతీరాన విశాఖ శ్రీ శారదాపీఠం ఆశ్రమాన్ని నిర్వహిస్తోందని, వేద పాఠశాల ఏర్పాటుకు సైతం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి సుముఖంగా ఉన్నారని సీఎంకు చెప్పారు. డెహ్రాడూన్ లో స్థలం కేటాయిస్తే విశాఖ శ్రీ శారదాపీఠం తరపున కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని, సాధువులకు, సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంతో విశాఖ శ్రీ శారదా పీఠానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎంకు గుర్తు చేసారు స్వామి స్వాత్మానందేంద్ర. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి ప్రతిఏటా చాతుర్మాస దీక్షను రిషికేష్ వద్ద గంగాతీరంలోనే చేపడతారని సీఎంకు వివరించారు. మార్చి 11వ తేదీన శివరాత్రి సందర్భంగా కుంభమేళాలో షాహిస్నాన్ కు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర హాజరవుతారని సీఎంకు చెప్పారు.



# సింహాద్రినాథుని దేవాలయంలో ఘనంగా సంబరాలు

## భోగి మంటతో ప్రారంభించిన విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిజీ







సింహాచలం: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యమానికి విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిజి.ముఖ్య అతిథిగా హాజరై భోగి మంట వెలిగించి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ యావత్ భారత్ దేశమంతా పట్టణాలు, పల్లెలు కొత్త కొత్త బట్టలతో పండుగ వాతావరణంలో ఉందని గతసంవత్సరం కరోన మహమ్మారి భయంకరంగా ప్రజలని ఇబ్బంది పెట్టింద ని ఈ సంవత్సరం ఎటువంటి విపత్తులు లేకుండా సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నా అని రైతుల పండుగగా భోగితో ప్రారంభ మవుతుందని స్వామీజీ అన్నారు సంబరాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హరిదాసు, గంగి రెడ్లు, తప్పిడి గుళ్ళు, కపిల గోవులు, ఎద్దులు, ఎద్దుల బండ్లు భక్తులను ఎంతగానో ఆకర్షించు ఉన్నాయి. ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## లోకేష్‌బాబుకు మినహా బాబు ఎవరికైనా ఉద్యోగమిచ్చారా?



విజయనగరం: రాష్ట్రంలో ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస పరిణా మాలను క్షుణ్ణంగా గమనిస్తున్న ప్రజలు.. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వైఖరిని ఛీ కొడుతున్నా, ఆయన బుద్ధి మాత్రం మారడం లేదని మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని చంద్రబాబు పిచ్చిపట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని మంత్రి బొత్స పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అండ్ కో ఆధ్వర్యంలో జరుగుతున్న కుతంత్రాలు బట్టబయలవుతున్నా ఆయనలో కనీస పశ్చాత్తాపం అనేది కూడా లేకుండా నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో ప్రజలు షాక్ ఇచ్చినా బాబు ఆలోచనా విధానంలో ఏమాత్రం మార్పులేదని చురకలు వేశారు.

గతంలో వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు, ఇప్పుడు రైతుల కోసం మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని మంత్రి బొత్స ఎద్దేవా చేశారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఆయన హయాంలో లోకేశ్‌బాబుకు మినహా ఎవరికి ఉద్యోగాలు కల్పించారని ప్రశ్నించారు. కమీషన్ల కోసం అమరావతిని, దోపిడీ నిమిత్తం పోలవరం ప్రాజెక్ట్‌ను వాడుకున్నారని విమర్శలు గుప్పించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన ఆయన.. పేదలకు ఏనాడైనా ఇళ్ల పట్టాలిచ్చారా అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసి, విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తే బాబుకు ఎందుకు అంత ఆక్రోశం అని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. మాన్సస్ చరిత్ర గురించి ఏమాత్రం అవగాహన లేని చంద్రబాబు.. ట్రస్ట్ అంతర్గత విషయాల్లో తల దూర్చడం తగదన్నారు.

ఆనంద గజపతి రాజు ట్రస్ట్ చైర్మన్ గా ఉండటం ఇష్టం లేని అశోక గజపతి రాజు మాన్సస్ రద్దు కోసం లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. కాగా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# వస్తున్నాయ్.. 83 తేజస్‌లు..!

## భద్రతా వ్యవహారాల కమిటీ కీలక నిర్ణయం



దిల్లీ: భారత వైమానిక దళాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మన వాయుసేనను బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.48వేల కోట్లతో 83 తేజస్ (ఎల్‌సీఏ - లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) ఫైటర్ జెట్‌ల కొనుగోలుకు ఆమోద ముద్రవేసింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ ఫైటర్ జెట్‌ల కొనుగోలుకు తీసుకున్న నిర్ణయం దేశ రక్షణ రంగం స్వయం సమృద్ధికి దోహదం చేస్తుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆశాభావం వ్యక్తంచేశారు.

రానున్న రోజుల్లో ఎల్‌సీఏ తేజస్ ఫైటర్ జెట్‌లు భారత వాయుసేనను పటిష్టం చేయనుందని రాజ్‌నాథ్ అన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా స్వదేశీ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. మొత్తం జెట్‌లలో 73 తేజస్ ఎంకే-1ఏ ఫైటర్ జెట్‌లు, 10 తేజస్ ఎంకే-1ఏ శిక్షణా జెట్‌లు. ఈ జెట్‌లలో పెద్ద సంఖ్యలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారని ఆయన ట్విటర్‌లో పేర్కొన్నారు. తేజస్ విమానాలను హిందుస్థాన్ ఏరోనాటికల్ సంస్థ తయారుచేస్తున్న విషయం తెలిసిందే.

మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
సింహాద్రి అప్పన్న కిరాణా స్టోర్స్
ప్రొ॥ శ్రీ పాలకుర్తి బాపిరాజు
పెద్దాపురం
తూ॥గో॥ జిల్లా

మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
ముప్పన వీర్రాజు
మాజీ ఆప్‌కో- డైరెక్టర్
వైయస్ఆర్‌సీపీ లీడర్
పెద్దాపురం
- తూ॥గో॥ జిల్లా

మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీదేవి బ్రాయిలర్ చికెన్ సెంటర్
సెల్ నెం : 70138 77252
ప్రొ. కె.సత్యనారాయణ & సన్స్
సినిమా సెంటర్
పెద్దాపురం
- తూ॥గో॥ జిల్లా

మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
మండపేట- స్వీట్ మార్ట్
ప్రొ॥ శ్రీ కనకాల సుబ్రమణ్యేశ్వరరావు
మాజీ మహారాణీ సత్రం ఛైర్మన్
మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్
వైయస్ఆర్‌సీపీ లీడర్
పెద్దాపురం - తూ॥గో॥ జిల్లా

మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ లలిత బ్రాయిలర్ చికెన్ సెంటర్
సెల్ నెం : 9989076891
వి.వి.రమణ & సన్స్
- వైయస్ఆర్‌సీపీ లీడర్
దర్గా సెంటర్
పెద్దాపురం - తూ॥గో॥ జిల్లా

మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
A to Z ఫ్యాన్సీ స్టోర్స్
ప్రొ : కృష్ణ ప్రసాద్
మెయిన్‌రోడ్డు
- పెద్దాపురం

మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
కనకాల బ్రదర్స్
Sri Krishna's CAKE's & BAKE's
98495 74101
87901 11899
90301 69447
శ్రీ కృష్ణా బేకరి
మావద్ద కూల్‌కేక్స్, హానీకేక్స్, చాక్లెట్ కేక్స్, ప్లమ్‌కేక్స్, పఫ్స్, దిల్ పసంద్, బ్రెడ్, రస్కులు లభించును
మెయిన్‌రోడ్, పెద్దాపురం

మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
All. In.One
శ్రీ సాయిబాబా ఫ్యాన్సీ & జనరల్ స్టోర్స్
ప్రొ : బొడ్డేటి సత్తిబాబు అండ్ సన్స్
మెయిన్‌రోడ్డు - పెద్దాపురం

మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ లలిత కిరాణా జనరల్ స్టోర్స్
ప్రొ. శ్రీ అడ్డెపల్లి లక్ష్మణరావు
మెయిన్‌రోడ్డు - పెద్దాపురం

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com